ప్రజాశక్తి

బుధవారం 30 అక్టోబర్ 2024 8 పేజీలు

ఎన్‌టిఆర్ కృష్ణా

కపిల్‌దేవ్ రాక

స్వాగతం పలికిన ఎంపి శివనాథ్

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఆంధ్రా క్రికెట్ అసోసియేషన్ అధ్యక్షులు, విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని), భారత క్రికెట్ మాజీ కెప్టెన్ కపిల్ దేవ్ మంగళవారం భేటీ అయ్యారు. రాష్ట్రంలో గోల్ఫ్ కోర్టు ఏర్పాటుకు సంబంధించి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడును కలిసేందుకు కపిల్‌దేవ్ విజయవాడ వచ్చారు. ఈ క్రమంలో గురునానక్ కాలనీలోని ఎంపి శివనాథ్ నివాసంలో కపిల్ దేవ్‌కు ఆయన సాదర స్వాగతం పలికి పుష్పగుచ్ఛం అందించి శాలువాతో సత్కరించి వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహూకరించారు. ఎపి క్రికెట్ విషయమై కపిల్ దేవ్‌తో చర్చించారు. రాష్ట్రంలో క్రికెట్ అభివృద్ధికి తీసుకుంటున్న చర్యలను కపిల్‌కు వివరించారు. రాజధాని అమరావతి ప్రాంతంలో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. విశాఖ - విజయనగరం మధ్య మరో అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్చలు జరుపుతున్నట్లు తెలిపారు. అనంతరం వారిద్దరూ సిఎం చంద్రబాబును కలిసేందుకు ఉండవల్లి వెళ్లారు.

కపిల్‌ను సత్కరిస్తున్న ఎంపి శివనాథ్

ఇసుక రీచ్‌లలో దొంగలు పడ్డారు!

● రెవెన్యూ, పోలీసు అధికారులకు గుత్తేదారు ఫిర్యాదు ?

ప్రజాశక్తి - కంచికచర్ల : ఎన్‌టిఆర్ జిల్లా కంచికచర్ల మండలం పెండ్యాల పరిధిలోని మునేటి ఇసుక రీచ్లో దొంగలు పడ్డారు ! గత 15 రోజులుగా పగలు ట్రాక్టర్ల ద్వారా, రాత్రి సమయంలో జెసిబిలు పెట్టి వందలాది లారీల్లో ఇసుక తవ్వకాలు జరిపి రవాణా చేశారు. ఇదంతా ఎవరి కనుసన్నల్లో జరిగిందో విచారించి నిజానిజాలు నిగ్గు తేల్చి ఇసుక దొంగలను గుర్తించాలని ఇసుక రీచ్ గుత్తేదారుడు మైనింగ్, పోలీసులకు ఫిర్యాదు చేయటం ఇసుక మాఫియాలో కొత్త ట్విస్టుగా ఉంది. ఇదంతా వింటుంటే ఇసుకేమిటి ? దొంగతనమేంటి ? అనే ఆశ్చర్యం కలగకమానదు. వివరాల్లోకి వెళ్తే...ఉచిత ఇసుక విధానంలో భాగంగా కంచికచర్ల మండలం పెండ్యాల పరిధిలోని మునేటిలో 1, 2 రీచ్‌లలో ఇసుక తవ్వకాలు జరిపి డంపింగ్ కేంద్రాలకు తరలించేందుకు కంచికచర్ల మండలం గొట్టుముక్కల గ్రామానికి చెందిన వ్యక్తి కాంట్రాక్టు దక్కించుకున్నాడు. ఈ నేపథ్యంలో జిల్లా అధికారులు ఈనెల 16వ తేదీ నుండి ఇసుక తవ్వకాలను ప్రారంభించారు. అయితే ఇసుక తవ్వకాలకు జెసిబిలు, రవాణాలకు లారీలు వెళ్లేందుకు రహదారుల్లేవు. అయినా అప్పటి నుండే ప్రతి రోజూ తవ్వకాలు జరిపి పగలు ట్రాక్టర్లలో, రాత్రి సమయాల్లో భారీ లారీల్లో ఇసుక రవాణా చేశారు. పగలు సంగతెలా ఉన్నా రాత్రి సమయాల్లో జెసిబిలతో ఇసుక తోడి వందలాది లారీల్లో విజయవాడ, హైదరాబాద్ వంటి ప్రాంతాలకు తరలించి సొమ్ము చేసుకున్నారు. విజయవాడ పార్లమెంటు పరిధిలోని ప్రజాప్రతినిధి, ఈ ప్రాంతానికి చెందిన అధికార పార్టీ నాయకుల పేరుతో (మిగతా 2లో)

ఇసుక రీచ్ ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ సౌమ్య (ఫైల్)

11 ఇసుక ట్రాక్టర్లు స్వాధీనం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ పరిధిలోని మునేటిలోని ప్రభుత్వ గుర్తింపు లేని రీచ్‌లో అక్రమంగా ఇసుక తరలిస్తున్న 11 ట్రాక్టర్లను పోలీసులు స్వాధీనం చేసు కున్నారు. అనంతరం వాటిని నందిగామ పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. నందిగామ ఎసిపి రవి కిరణ్, సిఐ వైవిఎల్ నాయుడు ఆధ్వర్యంలో సోమవారం రాత్రి పోలీసులు మెరుపు దాడులు నిర్వహించారు.

ఉపాధి నిధులు పక్కదారి

● సామాజిక తనిఖీల్లో వెల్లడి ● రూ.14 కోట్ల పనులపై ఆరా

ప్రజాశక్తి - వీరులపాడు : ఉపాధి పనుల్లో తీవ్ర అవినీతి వ్యవహారాలు చోటుచేసుకున్నాయి. సామాజిక తనిఖీల్లో ఈ విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. ఎన్‌టిఆర్ జిల్లా వీరులపాడు మండలంలోని 22 గ్రామపంచాయతీల్లో రూ.14 కోట్లను గ్రామీణ ఉపాధి పనుల పేరుతో సిబ్బంది అవినీతికి పాల్పడ్డారు. సామాజిక తనిఖీల్లో వెలుగులోకి వచ్చిన ఈ విషయాలు... అధికారులు సైతం నివ్వెర పోయేలా (మిగతా 2లో)

30 మందికి జరిమానా

ప్రజాశక్తి - విజయవాడ : మద్యం సేవించి వాహనాలు నడిపిన 30 మందికి న్యాయమూర్తి జరిమానా విధించారు. 1వ ట్రాఫిక్ పోలీసులు మొత్తం 30 కేసుల్లో మద్యం సేవించి వాహనాలు నడిపిన చోదకులను మంగళవారం సంబంధిత రైల్వే కోర్ట్‌లో ప్రవేశపెట్టారు. న్యాయమూర్తి ఆర్.వి.శర్మ 30 మందికి ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున జరిమానా విధించారు.



ఇసుక రీచ్‌లలో దొంగలు పడ్డారు !

(మొదటి పేజీ తరువాయి)

వందలాది లారీల్లో ఇసుక లూఠీ జరిగిందని లోకం కోడై కూసింది. అసలు రాత్రి సమయాల్లో ఇసుక తవ్వకాలు జరపకూడదన్న నిబంధన ఉన్నా యథేచ్ఛగా తవ్వకాలూ జరిపారు. ఇంత జరుగుతున్నా అధికారులెవరూ అటువైపు కన్నెత్తి చూడలేదు. నాలుగు రోజుల క్రితం రాత్రిపూట జరుగుతున్న ఇసుక తవ్వకాలను కీసర గ్రామస్తులు అడ్డుకున్నారు. అప్పుడు ఇసుక తవ్వకందారులకూ, గ్రామస్తులకూ మధ్య వాగ్వాదం జరిగింది. దీంతో లోడు చేసిన ఇసుకను దింపి వాహనదారులు వెళ్లిపోయారు. ఈ నేపథ్యంలో ఇసుక అక్రమ తవ్వకాలపై నాలుగు రోజులుగా మీడియాలో వరుస కథనాలు వచ్చాయి. కంచికచర్ల, నందిగామ ప్రాంతంలో జరుగుతున్న ఇసుక దందా గురించే రాష్ట్రవ్యాప్తంగా తీవ్రస్థాయిలో వివాదాస్పదం కావడంతో ప్రభుత్వం కూడా స్పందించింది. దీంతో ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్.వి.రాజశేఖరబాబు రంగంలోకి దిగారు. సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి డ్రోన్ల ద్వారా ఇసుక అక్రమాలను గుర్తించేందుకు చర్యలు తీసుకున్నారు. నాలుగు టాస్క్‌ఫోర్స్ బృందాలను కూడా నియమించారు. ఇంత వరకు బాగానే ఉంది. అసలు ట్విస్ట్ ఏమిటంటే పెండ్యాల పరిధిలోని రెండు రీచ్లలో తవ్వకాలకు కాంట్రాక్టు దక్కించుకున్న గుత్తేదారుడు అధికారులకు ఫిర్యాదు చేయడం. తాను తవ్వకాలకు అనుమతులు పొందిన రీచ్‌లలో దొంగలు పడినట్లు మైనింగ్, పోలీసు శాఖలకు ఫిర్యాదు చేసినట్లు తెలిసింది. ఇసుక తవ్వకాలకు అనుమతులు పొందిన రీచ్‌లను తాను స్వాధీనం చేసుకోలేదని, క్వారీలో రోడ్డు వేసి రీచ్‌లను తనకు అప్పగించాలని గతంలోనే ప్రభుత్వానికి దరఖాస్తు చేశానని, ఇప్పటి వరకు ఈ రెండు రీచ్‌లలో ఇసుక తవ్వకాలు ఎవరు జరిపారో విచారించాలని ఫిర్యాదులో పేర్కొన్నట్లు తెలిసింది. గుత్తేదారుడికి అధికారులకు ఇసుక రీచ్‌లు అప్పగించనప్పుడు 10 రోజూలకు పైగా పగలూ రాత్రి ఇసుక తవ్వకాలు జరిగితే రెవెన్యూ, మైనింగ్, పోలీస్ అధికారులు ఏంచేశారని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఈ నేపథ్యంలో అసలు ఇసుక దొంగలెవరనే దానిపై తగిన విచారణ జరిపి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ఉపాధి నిధులు పక్కదారి

(మొదటి పేజీ తరువాయి)

చేశాయి. జాబు కార్డు కలిగిన తనకు తెలియకుండా ఏకంగా 65 రోజులు మస్టర్ వేసి రూ.14,543 తన ఖాతాలోకి ఏవిధంగా వచ్చాయో తెలపాలని అధికారులను ఓ వ్యక్తి ప్రశ్నించాడు. దీంతో అధికారులు సైతం ఆశ్చర్యానికి గురయ్యారు. అలాగే ఫీల్డ్ అసిస్టెంట్ భార్య ఉపాధి హామీ పనులకు వెళ్లకుండానే ఆమె ఖాతాలోకి రూ.26,202 వెళ్లినట్టు సామాజిక తనిఖీ బందం అధికారుల దష్టికి తీసుకెళ్లింది.

సామాజిక తనిఖీ ప్రజావేదిక దృశ్యం

హైదరాబాదులో నివాసం ఉంటున్న వారికి ఓ గ్రామంలో ఉపాధి హామీ కార్మికులుగా మస్టర్ వేసి లక్షలాది రూపాయలు పక్కదారి పట్టించారు. పనులకు రాని ఓ వ్యక్తికి ఏకంగా 77 రోజులు మస్టర్ వేసి రూ.27 వేలను ఆయన ఖాతాలో జమచేశారు. వీరులపాడు మండలం జుజ్జూరు కేంద్రంలోని జల్లి ఏసేబు కళ్యాణ మండపంలో మంగళవారం జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ ప్రజావేదిక నిర్వహించారు. ప్రాజెక్ట్ డైరెక్టర్ ఏ రాములు, ఎంపిపి కోటేరు లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మండల పరిధిలో 2023-24లో సుమారు రూ.14 కోట్ల విలువైన పనులు జరిగినట్లు పేర్కొన్నారు. అయితే మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ ఫీల్డ్ అసిస్టెంట్లు తమ చేతివాటంతో లక్షలాది రూపాయలను తమ తమ వ్యక్తిగత ఖాతాల్లోకి జమ చేసుకున్నట్లు గుర్తించారు. నందలూరు, తాటిగుమ్మి, గోకరాజు పల్లి, కొణతల పల్లి, జుజ్జూరు, జగన్నాధపురం, పొన్నవరం, జమ్మవరం తదితర అధికారుల నుండి డబ్బులు రికవరీ చేస్తామని ప్రాజెక్టు అధికారి రాములు తెలిపారు. ముందుగా వారికి నోటీసులిచ్చి నిధులు రాబట్టి ప్రభుత్వానికి జమ చేస్తామని చెప్పారు. తదుపరి సంబంధిత అధికారులపైన, సిబ్బందిపైన చర్యలు తీసుకుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలో ఎంపిడిఒ అరుంధతి దేవి, ఎపిఒ జనార్ధన్, డిఇఒ విజయలక్ష్మి, విజిలెన్స్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగాల నియామక పత్రాలు అందజేత

ప్రజాశక్తి - విజయవాడ

విజయవాడ రైల్వే ఆడిటోరియంలో పోస్టల్ సర్కిల్ ఆధ్వర్యాన మంగళవారం ప్రధాన మంత్రి రోజ్ గార్ (పిఎంఆర్‌వై) మేళా ట్రాంచ్ - 1 (ఫేస్-2) కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విజయవాడ ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)తోపాటు సెంట్రల్ ఎంఎల్ఎ బొండా ఉమా మహేశ్వర రావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలు సాధించిన మొత్తం 185 మందికి ఎంపి శివనాథ్, ఎంఎల్ఎ బొండా నియామక పత్రాలు అందజేశారు. విజయవాడ పరిధిలో 151 మంది పోస్టల్ డిపార్ట్మెంట్, రైల్వేస్ నుండి 10 మంది, స్కూల్ అఫ్ ప్లానింగ్ ఆర్కిటెక్చర్ 15 మంది, ఎఫ్‌సిఐ నుండి ఆరుగురు, ఐఒబి నుండి ముగ్గురికి నియామక పత్రాలను అందజేశారు. ఈకార్యక్రమంలో విజయవాడ రీజనల్ పోస్ట్‌మాస్టర్ జనరల్ దేవి రెడ్డి శ్రీధర్ మూర్తి, ఆంధ్రప్రదేశ్ చీఫ్ పోస్ట్ మాస్టర్ జనరల్ కే.ప్రకాష్, రైల్వే డిఆర్ఎం నరేంద్ర ఆనందరావు పాటిల్, బిఎస్ఎన్ఎల్ మేనేజర్ ఎం.శేషాచలం పాల్గొన్నారు.

క్యూబాకు సిఐటియు సంఘీభావం

ప్రజాశక్తి - విజయవాడ : విజయవాడ ధర్నా చౌక్‌లో సిఐటియు ఆధ్వర్యంలో మంగళవారం క్యూబా సంఘీభావ కార్యక్రమం జరిగింది. జెండాలు, ఫ్లెక్సీలు చేతబట్టి క్యూబాకు అనుకూలంగా నినాదాలు చేశారు. అమెరికా సామ్రాజ్యవాదానికి వ్యతిరేకంగా పోరాడుతున్న క్యూబా ప్రజలకు జేజేలు, అమెరికన్ సామ్రాజ్యవాదం నశించాలని నినదించారు. ఈ కార్యక్రమంలో సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నర్సింగరావు, రాష్ట్ర నాయకులు కె.ఉమామహేశ్వరరావు, దయ రమాదేవి, ఆర్.వి.నరసింహారావు, కె.ఆర్.కెమూర్తి, నరసింహులు, ఎన్‌టిఆర్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎ.వెంకటేశ్వరరావు, ఎన్.హెచ్ శ్రీనివాస్, జిల్లా, నగర నాయకులు కె.దుర్గారావు, ఇ.వి నారాయణ, ఎం.సోమేశ్వరరావు, ఎం.బాబురావు, సుబ్బారావు, ప్రవీణ; సీతారాములు, బ్రహ్మయ్య, మురళి, లక్ష్మణ్, హనుమంతరావు పాల్గొన్నారు.

ఇవిఎం గోడౌన్‌ను తనిఖీ చేసిన నిధి మీనా

ప్రజాశక్తి - గొల్లపూడి : గొల్లపూడి మార్కెట్ యార్డ్‌లో ఈవీఎంలను భద్రపరిచిన గోదామును మంగళవారం జిల్లా ఇన్‌చార్జ్ కలెక్టర్ డా. నిధి పరిశీలించారు. సాధారణ తనిఖీలలో భాగంగా జిల్లా ఎలక్షన్ గోడౌన్‌కు వేసిన సీల్‌లను, ఈవీఎంల రక్షణకు సంబంధించిన భద్రతా ఏర్పాట్లను, సిసి కెమెరాల నిఘాను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్లో సంతకం చేశారు. ఈ తనిఖీలో డిఆర్ఓ వి.శ్రీనివాసరావు, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ డిటి మధుబాబు పాల్గొన్నారు.

IN THE COURT OF THE PRL. SENIOR CIVIL JUDGE, MACHILIPATNAM
I.P. NO. 23/2022

Between :
Vatsavai Veera Venkata Satyanarayana Raju ... Petitioner
Vs
Seru Prasad and 2 others.... Respondents

To,
R1) Seru Prasad, S/o. Harichandra Rao, R/o. D.No. 21/229-2, Batchupeta, Machilipatnam, Krishna District.

పై నెంబరు ఐ.పి.లో 1వ రెస్పాండెంట్ యొక్క నోటీసు అమలు నిమిత్తం ది. 15-11-2024వ తేదీకి వాయిదా అయివున్నది. కావున సదరు వాయిదా రోజున నేరుగా గానీ లేక న్యాయవాది ద్వారా గానీ పై కోర్టువారి యెదుట ఉదయం 10-30 గం.లకు హాజరై తమరి యొక్క ఆక్షేపణలు తెలుపుకొనగలరు. లేనియెడల పై నెంబరున మీ పరోక్షమున తదుపరి గ్రంథములు జరిపించ బడునని ఇందుమూలంగా తెలియజేయడ మైనది.

మచిలీపట్నం
ది.28-10-2024

ఇట్లు
పేర్ని సురేష్‌బాబు
న్యాయవాది
మచిలీపట్నం.
సెల్ నెం. **9346422969**

మహారాజశ్రీ నందిగామ సీనియర్ సివిల్‌జడ్జి వారి కోర్టు
E.P.No.1/2022 in O.S.No.118/2023

Between
మల్లెల ఆదినారాయణ – D.hr
And
1). **బడే భాస్కరరావు**
2). **బడే చంద్రశేఖర్** } **J.DRS**

పైన నెంబరు కేసులోని **DHR** కు రావలసిన పై నెంబరు డిక్రీ బాకీ అనగా వారంటు బాకీ వసూలు నిమిత్తం **J.DRS** కు చెందినఈక్రింది షెడ్యూలు ఆస్థిని **ది.01.11.2024**వ తేదిన ఉదయం గం॥10.30 ని॥లకు పై కోర్టువారి ఎదుట బహిరంగ వేలం నిర్వహించడును. కావున వేలంపాటలో పాల్గొని, పాడుకొనదలచిన వారు ఆరోజున,ఆసమయానికి పై కోర్టువారిఎదుట హాజరై వేలం పాటలో పాల్గొనవలసినదిగా యిందుమూలంగా తెలియజేయడమైనది.

షెడ్యూలు: కృష్ణాజిల్లా జగ్గయ్యపేట మండలం, షేర్‌మహ్మద్‌పేట, గ్రామ పరిధిలోని ఆర్.ఎస్.నెం.95లో య 0-18 సెంట్ల స్థలము,ఇందులోని డి.నెం.1-141,అసిస్మెంట్ నెం. 91గా గల **శోభ&సులోచన** రైస్&ఫ్లోర్‌మిల్,**దీనికి హద్దులు : తూర్పు** : చింతల నాగేశ్వరరావు భూమి, **దక్షిణం** : షేక్ జిలానీ భూమి, **పడమర:**రోడ్డు, **ఉత్తరం** : రోడ్డు .

DHR విలువ **12,00,000/-**
అమీనా విలువ 40,00,000/-
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)

ఇ.వి.జగన్నాధరావు, ఇ.రంగారావు
జి.లక్ష్మీనారాయణ, ఎ.విజయ భాస్కర్
DHR తరుపున అడ్వకేట్స్

నందిగామ
తేది.28.10.2024

మహారాజశ్రీ తిరువూరు ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టు వారి దివ్యసముఖమునకు
E.P.52/2024 IN O.S.231/2021

వనమా శ్రీనివాసరావు, S/o. జగన్నాధం, వయస్సు 52 సం.లు, వ్యాపారం, నివాసం, నడిమి తిరువూరు, తిరువూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా ... DHr /వాది

And

యరమల పరమేశ్వరరెడ్డి, S/o రామిరెడ్డి, వయస్సు 45 సం.లు, వ్యవసాయం మరియు వ్యాపారం, నివాసం. శాంతినగర్, తిరువూరు తిరువూరు మండలం, ఎన్టీఆర్ జిల్లా ...JDr/ప్రతివాది

డి.హెచ్.ఆర్./వాది జె.డి.ఆర్./ ప్రతివాది నుండి సదరు E.P. బాకీ రాబట్టుకొను నిమిత్తం సదరు కోర్టు ద్వారా ఆర్డరు 21 రూల్ 64 నోటీసు జారీచేసినప్పటికి పలుపర్యాయములు బేటాలు చెల్లించియున్నాను. జె.డి.ఆర్. సదరు నోటీసును పుచ్చుకొనక కాలయాపన చేయుచూ వచ్చినందున శ్రీ కోర్టు వారి ఎదుట ది.21-11-2024వ తేదీన ఉదయం 10-30 గంటలకు హాజరు కావలసిందిగా పత్రికాముఖంగా తెలియజేయడ మైనది. లేనిచో పరోక్షమునందు తీర్మానించబడును. కావున జె.డి.ఆర్./ ప్రతివాది ది.21-11-2024వ తేదీన వ్యక్తిగతంగా కానీ, ప్లీడరు గారి ద్వారా గానీ కోర్టులో హాజరుకాగలరు. లేనియెడల, శ్రీ కోర్టు వారు పైనంబరు EP ను జె.డి.ఆర్./ ప్రతివాది పరోక్షంగా తీర్మానించుదురు.

శ్రీ కోర్టు వారి ఉత్తర్వులనూ అనుసరించి

రాజవరపు శ్రీనివాసరావు, B.Com, B.L
పిటీషనర్ న్యాయవాది,
తిరువూరు, ఎన్టీఆర్ జిల్లా
సెల్ నెం. **9440438338**

తిరువూరు
ది.28-10-2024

IN THE COURT OF THE IX ADDITIONAL DISTRICT JUDGE :: KRISHNA :: MACHILIPATNAM
M.V.O.P. NO. 109/2023

Between:
1) Medisetti Lokeswara Rao
(Son of the Deceased)
2) Kakarla Durga Bhavani
(Daughter of the Deceased)
..... PETITIONERS/CLAIMANTS
AND
1) Murari Sravan Kumar,
(Driver of Skoda Car)
2) Vemana Aditya. (Owner of Skoda Car)
..... RESPONDENTS

To:
R2) Vemana Aditya, S/o. Rama Krishna, Hindu, aged about 30 years, owner of Skoda Car bearing Reg. No. AP.07. AR.999, R/o.D.No.8-521B, Flat No.4, Preethy Homes, Tadigadapa Donka Road, Yanamalakuduru, Vijayawada city, NTR District.

పై నెంబరు గల M.V.O.P. నందు మీకు నోటీసు నిమిత్తం ది: 28.11.2024 వ తేదీకి వాయిదా అయిఉన్నది. కావున సదరు వాయిదా తేదీన మీరు స్వయంగా కానీ, మీ తరుపు న్యాయవాది గారి ద్వారా కానీ పై శ్రీకోర్టు వారి ఎదుట ఉదయం 10.30 ని॥ లకు హాజరు అయి ఆక్షేపణలు ఏమైనా ఉన్న ఎడల తెలుపు కొనవలెను. లేనిఎడల పరోక్షముగా, మీకు వ్యతిరేకముగా తీర్మానించబడును.

(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
వాయిదా తేదీ : 28.11.2024.

మచిలీపట్నం,
తేది: 28.10.2024

ఇట్లు
జి.వి.రమణ,
న్యాయవాది, మచిలీపట్నం
సెల్: **9393778888.**

మహారాజ శ్రీ కర్నూలు రెండవ అదనపు జూనియర్ సివిల్ జడ్జి గారి కోర్టులో
ఓ.యస్.నెం.78/2023

పి.మనోజ్‌కుమార్. ...వాది
-Vs-
చుండూరి చక్రవరి. ...ప్రతివాది

ప్రతివాదికి దావా సమన్లు

సి.చక్రవర్తి తండ్రి రాజ్‌కుమార్, వయస్సు 42 సంవత్సరాలు, ఇంటి.నెం.5-7/21, కె.యల్.రావు నగర్, రెండవ వీధి,బి.యస్.యన్.యల్. ఆఫీస్ ఎదురుగా, విజయవాడ,ఎ,పి.

పై నంబరు దావా లో వాది, ప్రతివాది నుండి తనకు రావలసిన ప్రామిసరీ నోటు బాకీ బపత్తు అసలు,వడ్డీ కోర్టు ఖర్చులు రాబట్టుకొనుటకు మీ పైన పై కోర్టులో దావా దాఖలు చేసినాడు. ఇందులో ప్రతివాది అయిన మీకు ఏమైన అక్షేపణలు వున్న యెడల 02-12-2024 వ తేది ఉదయం 10.30 గంటలకు పై కోర్టులో మీరుకాని మీ తరుపు న్యాయవాదికాని హాజరై మీకు గల అభ్యంతరములు తెలుపుకోవలెను. లేనియెడల మీ పరోక్షమున సదరు దావావిచారించి తీర్మానింప బడునని ఇందుమూలముగా తెలియజేడమైనది.

కోర్టు వారి ఉత్తర్వుల మేరకు

సి.లక్ష్మణస్వామి
తేది: 02-12-2024
వాది తరుపు న్యాయవాది, కర్నూలు.

In The Court Of The Prl. Senior Civil Judge :: Eluru
E.P.No.39/2021 in O.S.No.18/1997

Between:
Vadlapatla Mallik ***...D.H.R***
AND
Vadlapatla Prameela Devi & Others ***...J.D.R***

TO:
3rd J.D.R: Smt. Katneni Swarajya Lakshmi, W/o. Raja Ram Mohan Rao, Lorry Business, Auto Nagar, **Vijayawada.**
4th J.D.R: Smt. Katneni Gayatri, W/o. Raja Ram Mohan Rao, Transport Business, Auto Nagar, **Vijayawada.**

పై గ్రంథములో డి.హెచ్.ఆర్. తన వాటాకి రాబడిన వాటాలు పొందుటకు పిటీషను దాఖలు చేయగా కోర్టు వారు ప్రతివాదులకి నోటీసు ఆర్డరు వేసియున్నారు. మీకు ఎన్నిమారులు నోటీసు జారీ చేసిననూ తీసుకొనకపోవుట చేత శ్రీ కోర్టు వారు పబ్లికేషన్ ద్వారా నోటీసు జారీ చేయమని ఆర్డరు వేసినారు. కావున మీరు వ్యక్తిగతముగా కాని మీ అడ్వకేట్ ద్వారా కాని **ది.02-12-2024**వ **తేదీ ఉదయం గం॥10:00 ని॥లకు పై కోర్టు వారి ఎదుట హాజరు కావలయును.** లేని ఎడల మీ పరోక్షమున కేసు తీర్మానము చేయబడును.

//By Order//

P.S.CHAND
Advocate, Eluru.
Cell: 9440111566

Eluru,
28-10-24.

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్
O. S. No. 162/2020

Between:
తుమ్మేపల్లి వెంకట శ్రీనివాసరావు.....వాది
మరియు
నూనవత్ మాన్యూరి మరియు ఇతరులు ... ప్రతివాదులు

To
నూనవత్ వెంకట రామ నాయిక్, తండ్రి వెంకటేశ్వర్లు (లేటు), కానిస్టేబుల్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా .... 3వ రెస్పాండెంట్/

పై నంబర్ దావా నందు మీ హాజరు నిమిత్తము మీకు 04.11.2024 వాయిదా యుండి వున్నది. మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా కాని ఆ రోజున శ్రీ కోర్టు వారి ఎదుట హజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ఇవ్వబడినది. లేని యెడల మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించబడును.

ఇట్లు
గోపు వెంకట శ్రావణ్ కుమార్,
న్యాయవాది, నందిగామ
నందిగామ సెల్ **:9849348063.**

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్
I. A. No.17/2020 in 162/2020

Between:
తుమ్మేపల్లి వెంకట శ్రీనివాసరావు.....పిటీషన్/వాది
మరియు
నూనవత్ మాన్యూరి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To
నూనవత్ వెంకట రామ నాయిక్, తండ్రి వెంకటేశ్వర్లు (లేటు), కానిస్టేబుల్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా.. ..... 3వ రెస్పాండెంట్/ప్రతివాది

పై నంబర్ దావా నందు మీ హాజరు నిమిత్తము మీకు 04.11.2024 వాయిదా యుండి వున్నది. మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా కాని ఆ రోజున శ్రీ కోర్టు వారి ఎదుట హజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ఇవ్వబడినది. లేని యెడల మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించబడును.

ఇట్లు
గోపు వెంకట శ్రావణ్ కుమార్,
న్యాయవాది, నందిగామ
నందిగామ సెల్ **:9849348063.**

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్
I. A. No.93/2022 in 162/2020

Between:
తుమ్మేపల్లి వెంకట శ్రీనివాసరావు.....పిటీషనరు/వాది
మరియు
నూనవత్ మాన్యూరి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To
నూనవత్ వెంకట రామ నాయిక్, తండ్రి వెంకటేశ్వర్లు (లేటు), కానిస్టేబుల్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా ..... 3వ రెస్పాండెంట్/ప్రతివాది

పై నంబర్ దావా నందు మీ హాజరు నిమిత్తము మీకు 04.11.2024 వాయిదా యుండి వున్నది. మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా కాని ఆ రోజున శ్రీ కోర్టు వారి ఎదుట హజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ఇవ్వబడినది. లేని యెడల మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించబడును.

ఇట్లు
గోపు వెంకట శ్రావణ్ కుమార్,
న్యాయవాది, నందిగామ
నందిగామ సెల్ **:9849348063.**

మహారాజశ్రీ నందిగామ అడిషనల్ సివిల్ జడ్జి జూనియర్ డివిజన్
I. A. No.94/2022 in OsNo 162/2020

Between:
తుమ్మేపల్లి
వెంకట శ్రీనివాసరావు .....పిటీషనరు/వాది
మరియు
నూనవత్ మాన్యూరి మరియు ఇతరులు ... రెస్పాండెంట్స్/ ప్రతివాదులు

To
నూనవత్ వెంకట రామ నాయిక్, తండ్రి వెంకటేశ్వర్లు (లేటు), కానిస్టేబుల్, మచిలీపట్నం, కృష్ణా జిల్లా .... .. 3వ రెస్పాండెంట్/ప్రతివాది

పై నంబర్ దావా నందు మీ హాజరు నిమిత్తము మీకు 04.11.2024 వాయిదా యుండి వున్నది. మీరు స్వయంగా గాని న్యాయవాది ద్వారా కాని ఆ రోజున శ్రీ కోర్టు వారి ఎదుట హజరై మీ అభ్యంతరములు తెలుపుకొనవలసినదిగా శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల మేరకు ఈ ప్రకటన ఇవ్వబడినది. లేని యెడల మీకు పరోక్షముగా శ్రీ కోర్టు వారు తీర్మానించబడును.

ఇట్లు
గోపు వెంకట శ్రావణ్ కుమార్,
న్యాయవాది, నందిగామ
నందిగామ
ది.26-10-2024 సెల్ **:9849348063.**

బాణాసంచా దుకాణాల వద్ద జాగ్రత్తలు తప్పనిసరి

గుడివాడలో బాణాసంచా షాపులను పరిశీలిస్తున్న జిల్లా కలెక్టర్, ఎస్పి

కలెక్టర్ బాలాజీ, ఎస్పి గంగాధరరావు

ప్రజాశక్తి-గుడివాడ : బాణాసంచా దుకాణాల వద్ద అగ్ని ప్రమాదాలకు తావు లేకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ డి.కె బాలాజీ అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక దొండపాడు కాలువ సెంటర్ వద్ద దీపావళి సందర్భంగా ఏర్పాటు చేయనున్న బాణాసంచా దుకాణాల ప్రాంతాన్ని జిల్లా కలెక్టర్ బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్‌రావు, పోలీస్ అధికారులు, ఫైర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలసి పరిశీలించారు. బాణాసంచా దుకాణాల వద్ద అవాంఛనీయ సంఘటనలు జరిగితే వెంటనే స్పందించి అత్యవసరంగా ప్రమాదాలు నివారించేందుకు తగిన నీటి వనరులు ఉండాలని, ఇక్కడ సమీపంలో కాలువ నుండి ఫైర్ ఇంజన్‌తో నీటి సరఫరా డెమో కలెక్టర్ పరిశీలించారు. అగ్ని ప్రమాదాల నివారణకు ఫైర్ ఇంజన్లు సిద్ధంగా ఉంచాలని, అత్యవసర వైద్య పరిస్థితి ఎదుర్కొనేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ ఆర్‌డివో జి.బాలసుబ్రమణ్యం, మున్సిపల్ కమిషనర్ బి.శ్రీనివాసరావు, జిల్లా ఫైర్ అధికారి ఏసురత్నం, సహాయ ఫైర్ అధికారి జె.ఆంజనేయులు, తాసిల్దారు వి.రామకోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టరేట్ (కృష్ణా): పెడన బైపాస్ రోడ్డు వద్ద, ఎన్టీఆర్ సర్కిల్ వద్ద దీపావళి సందర్భంగా ఏర్పాటు చేయనున్న బాణాసంచా దుకాణాల ప్రాంతాలను కలెక్టర్ బాలాజీ, జిల్లా కలెక్టర్ జిల్లా ఎస్పీ ఆర్ గంగాధర్ రావు, పోలీస్ అధికారులు, ఫైర్, మున్సిపల్, రెవెన్యూ అధికారులతో కలిసి మంగళవారం పరిశీలించారు. అత్యవసర వైద్య పరిస్థితి ఎదుర్కునేందుకు మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయాలని వైద్య అధికారులకు సూచించారు. బందరు ఆర్డిఒ కే స్వాతి, మున్సిపల్ కమిషనర్ సిహెచ్ వివిఎస్ బాపిరాజు, జిల్లా ఫైర్ అధికారి ఏసురత్నం, తాసిల్దారు మధుసూదన్ రావు తదితరులు కలెక్టర్ వెంట ఉన్నారు.

టిడిపి సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వడ్లమన్నాడు గ్రామంలో టిడిపి సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రామ మాజీ సర్పంచ్ కానూరి శుబ్రమణ్యచౌదరి, గ్రామ టీడీపీ అద్యక్షులు పెన్నేరు రమేష్‌బాబు, జానీ తదితరులు పాల్గొన్నారు.

ఉపకార వేతనాలకు దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

కృష్ణాజిల్లాలో 2024- 25 విద్యా సంవత్సరానికి సంబంధించి 9, 10వ తరగతులు, ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుచున్న బిసి, ఇబిసి, సంచార జాతుల కులములకు చెందిన విద్యార్థిని, విద్యార్థులు కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పిఎం యశస్వి పథకం కింద ఉపకారవేతనాలు పొందుటకు అర్హత కలిగిన అభ్యర్థుల నుండి దరఖాస్తులను కోరుతున్నట్లు జిల్లా వెనుక బడిన తరగతుల సంక్షేమం, సాధికారత అధికారి జి.రమేష్ తెలిపారు. అర్హత కలిగిన 9వ, 10వ తరగతి చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులు మరియు ఇంటర్ ప్రథమ, ద్వితీయ సంవత్సరం చదువుచున్న విద్యార్థిని, విద్యార్థులు ఈ నెల అనగా 2024 అక్టోబర్ 31వ తేదీ లోపు ధరఖాస్తు చేసుకోవాలన్నారు. దరఖాస్తుతో పాటుగా కుల, ఆదాయ, పాఠశాల, కళాశాల ధ్రువీకరణ పత్రాలను ఆన్లైన్లో పొందుపరచాలన్నారు. విద్యార్థుల తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ.2.50 లక్షలకు మించరాదన్నారు. పూర్తి వివరములకు https://vet.nta.ac.in చూడాలన్నారు.

నూతన కౌలు చట్టం ఆమోదయోగ్యంగా ఉండాలి

ప్రజాశక్తి-మొవ్వ: మండలంలోని చినముత్తేవి గ్రామంలో మంగళవారం గ్రామ కౌలు రైతుల సమావేశం నిర్వహించారు. 2024 ఖరీఫ్ సీజన్ నుండి కొనుగోలు చేసే ధాన్యంను సక్రమంగా కొనుగోలు చేయాలని, రైతు సేవా కేంద్రాలలో తీసిన ధాన్యం తేమ శాతాన్ని పరిగణనలోకి తీసుకొని కొనుగోలు చేయాలని, రైతుల వద్ద నుండి ధాన్యం కొనుగోలు చేసిన 48 గంటల్లో బ్యాంకు ఖాతాలలో నగదును జమ చేయాలని, ప్రభుత్వం తీసుకురాబోతున్న నూతన కౌలు చట్టం కౌలు రైతులకు ఆమోదయోగ్యంగా ఉండాలని సమావేశంలో తీర్మానించారు. ఈ సమావేశంలో ఎపి కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పంచకర్ల రంగారావు మాట్లాడుతూ రాష్ట్రంలో లక్షలాది మంది కౌలు రైతులు వ్యవసాయ రంగంలో సేవ చేస్తున్నా శ్రమకు తగ్గ ఫలితాలు రావడం లేదని, కౌలు రైతులు అప్పుల పాలవుతున్నారని తెలిపారు. ప్రకృతి వైపరీత్యాల వల్ల, ప్రభుత్వ కౌలు రైతు వ్యతిరేక విధానాల వల్ల నష్టపోతున్నారన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం కౌలు రైతులను అన్ని విధాలుగా ఆదుకునే విధంగా నూతన చట్టాన్ని తీసుకురావాలన్నారు. అన్నదాత సుఖీభవ ద్వార కౌలు రైతులకు రూ.20 వేలు ఇవ్వాలని కోరారు. అనంతరం నూతన గ్రామ కమిటీ ఎన్నుకున్నారు. ఎపి కౌలు రైతు సంఘం చినముత్తేవి గ్రామ కమిటీ అధ్యక్షులుగా వేములమడ బసవశంకర్రావు, కార్యదర్శిగా డెక్క శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా కడవకల్లు మురళి, సహాయ కార్యదర్శిగా తూములూరి వీరయ్య, కమిటీ సభ్యులగా విష్ణుదాసు నారాయణ, మేళ్ల నాగరాజు, కొమ్ము ఇసాక్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో జిల్లా సహాయ కార్యదర్శి శీలం నారాయణరావు పాల్గొన్నారు.

ధాన్యం వాహన పర్యవేక్షణ విధులు నుండి మినహాయించండి

ఎపి గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయీస్ ఫెడరేషన్

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఖరీఫ్ పంట ధాన్యం దిగుమతి వాహనాల కదలికల పర్యవేక్షణ అధికారుల విధుల నుండి మినహాయింపు ఇవ్వాలని కోరుతూ ఎపి గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయీస్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో పలువురు సచివాలయ అడ్మిన్‌లు మంగళవారం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ సిహెచ్‌వివి బాపిరాజును కలిసి వినతి పత్రం అందజేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం అడ్మిన్లందరకి ఇంటి, నీటి పన్నుల వసూళ్ల బాధ్యత ప్రభుత్వం అప్పగించిందని రోజువారీ లక్ష్యం పెట్టడంతో అడ్మిన్ లు అందరు పన్నులు లక్ష్య సాధనలో తలమునకలై ఉన్నారని కాబట్టి ఇటువంటి తరుణంలో ధాన్యం వాహనాల వద్ద డ్యూటీలు వేస్తే పన్నుల వసూళ్లలో లక్ష్యం చేరుకోలేమని కాబట్టి వాహనాల వద్ద వేసిన విదుల నుండి అడ్మిన్ లను మినహాయించాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం ఇచ్చిన వారిలో పిఎన్‌వి కిరణ్ కుమార్, అబ్దుల్ అరిఫ్, సుబ్రమణ్యం, ప్రవీణ్ కుమార్, శాలిని ఉన్నారు.

నిబంధనలకు విరుద్ధంగా బాణాసంచా దుకాణాలు

దుకాణాలు ఏర్పాటు చేసే ప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఆర్‌డిఒ

ప్రజాశక్తి-పెడన: పట్టణ పరిధిలోని గుడివాడ రోడ్డులో బాణాసంచా దుకాణాల ఏర్పాటుకు అనుమతుల కోసం పలువురు దరఖాస్తులు చేశారు. అయితే అధికారుల పరిశీలనలో ఈ ప్రాంతానికి ఆనుకుని వరిగడ్డి వాములు, వ్యవసాయ పంటలు ఉండటంతో స్థానికుల అభ్యంతర వ్యక్తం చేశారు. ఈ విషయం ఆర్డీవో స్వాతికి తెలియడంతో మంగళవారం సాయంత్రం ఘటన స్థలానికి చేరుకున్నారు. ఇంచార్జి తాసిల్దార్ కూనపురెడ్డి అనిల్ కుమార్‌తో పాటు పలు శాఖల అధికారులకు అనుమతులు రద్దు చేయాలని ఆదేశాలు జారీ చేశారు. అంతేకాకుండా డివిజన్ పరిధిలోని అన్ని ప్రాంతాల్లోనూ రేకుల షెడ్లను ఏర్పాటు చేసి అమ్మకాలు అనుమతులు కోరుతుంటే పెడన పట్నంలో షామియానా టెంట్లు వేసి అనుమతులు ఏమిటంటూ తాసిల్దారిపై ఆగ్రహం వ్యక్తం చేశారు. రేకుల షెడ్లతో పాటు కనీసం సౌకర్యాలు కూడా ఏర్పాటు చేయకపోవడంపై నిప్పులు చెరిగారు. వాహనాల పార్కింగ్, వాటర్ ట్యాంక్‌లు, ఈ స్థలానికి ఆనుకుని కోతకు సిద్ధంగా ఉన్న వరి పంటలపై ఏదైనా ప్రమాదం జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారంటూ నిలదీశారు. స్థానికులు అభ్యంతరం వ్యక్తం చేసినప్పటికీ ఎలా అనుమతులకు దరఖాస్తులు చేసుకున్నారంటూ షాప్ యజమానులను ప్రశ్నించారు. విషయం తెలుసుకున్న స్థానిక టిడిపికి చెందిన నాయకులు తాసిల్దార్ కార్యాలయం చేరుకుని అనుమతులు ఇవ్వాల్సిందేనని కోరారు. దీంతో సుముఖంగా ఉన్నట్లు సమాచారం. ఇదిలా ఉండగా ఉన్నతాధికారులు అభ్యంతరం వ్యక్తం చేసినా ఇంచార్జ్ తాసిల్దార్ షాప్ యజమానులను పిలిచి తన కార్యాలయంలోనే లాటరీ పద్ధతి ద్వారా షాపులు కేటాయిస్తున్నారని వినికిడి. దీనిపై ఇన్చార్జి తాసిల్దార్ అనిల్ కుమార్‌ను వివరణ కోరగా షామియానా టెంట్లను తీసి మళ్లీ కొత్తగా మార్కింగ్ ఇస్తామని ఆ ప్రాంతంలో షెడ్లు నిర్మించిన తర్వాతే దుకాణాలను అనుమతులు జారీ చేస్తామని చెప్పారు.

ఎడ్ల బండ్లు వెళ్లకుండా గండి

ప్రజాశక్తి-ఘంటసాల: రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ఉచిత ఇసుక విధానం గ్రామాలలోని కొందరికి తలనొప్పిగా మారడంతో ఎలాగైనా ఇసుక బయటకు వెళ్లకుండా విశ్వ ప్రయత్నాలు సాగిస్తున్నారు. ఇందులో భాగంగానే ఘంటసాల మండలం పాపవినాశనం గ్రామంలో క్వారీకి వెళ్లే దారి గండి కొట్టి కనీసం ఎడ్ల బండ్లు కూడా వెళ్లకుండా చేశారని పలువురు ఎడ్లబండ్ల యజమానులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

ప్రభుత్వం తీసుకువచ్చిన ఇసుక ఉచిత విధానం కొంతమందికి కంఠగింపుగా ఉండటంతో పాపవినాశనం నుంచి ఇసుక బయటకు వెళ్లకుండా గండి కొట్టారని పలువురు ఆ గ్రామానికి చెందిన ఎడ్లబండ్ల యజమానులు వాపోతున్నారు. తాము ఈ గ్రామానికి చెందిన వారమేనని, మరీ ఇంత అన్యాయంగా గండి కొట్టడం సబబు కాదని ఎడ్ల బండ్ల యజమానులు వాపోతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి గండిని పూడ్చాలని, ప్రభుత్వం ఆదేశించిన మేరకు నది నుంచి ఎడ్లబండ్లతో ఇసుక తోలుకునేందుకు అవకాశం కల్పించాలని కోరుతున్నారు.

ఇళ్లపట్టాలు పంపిణీ

ప్రజాశక్తి-కంకిపాడు: తాడిగడప మున్సిపాలిటీలోని తాడిగడప కట్ట డ్రైనేజీ అభివృద్ధిలో భాగంగా ఇల్లు కోల్పోయిన వారికి వణుకూరు గ్రామంలో ఇద్దరికి, ఎప్పటి నుంచో ఇళ్లస్థలాలకు వినతులు ఇస్తున్న నలుగురికి పోరంకిలోని ఎమ్మెల్యే కార్యాలయంలో ఎమ్మెల్యే బోడే ప్రసాద్ మంగళవారం ఇళ్లపట్టాలు అందజేశారు.

ఈ కార్యక్రమంలో తాడిగడప మున్సిపాలిటీ అధ్యక్షులు అనుమోలు ప్రభాకరరావు, మండల అధ్యక్షులు కోయ ఆనంద్ పాల్గొన్నారు.

రాజుకు సత్కారం

ప్రజాశక్తి-పమిడిముక్కల: రికార్డు అసిస్టెంట్‌గా నైనవరపు రాజు ఉద్యోగ బాధ్యతలు నిర్వహించి క్రమశిక్షణతో ఓర్పుతో సహనముతో మంచి పేరు తెచ్చుకున్నారని మాజీ ఆప్కాబ్ చైర్మన్ పిన్నమనేని వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం పమిడిముక్కల మండలంలోని తాడంకి ఉన్నత పాఠశాలలో రికార్డ్ అసిస్టెంట్‌గా పని చేస్తున్న నైనవరపు రాజు ఉద్యోగ విరమణ సందర్భంగా ఆయన్ను సన్మానించారు.



ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు యలమంచిలి ప్రసాద్, తాడంకి గ్రామ సర్పంచ్ జంపాన ధనలక్ష్మి, ఎంపీటీసీ కూచిపూడి శ్రీలక్ష్మి, ఉపాధ్యాయుల రవికుమార్, జంపాల రఘు పాల్గొన్నారు.

కృషి విజ్ఞాన కేంద్రం సందర్శన

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాలలోని కృషి విజ్ఞాన కేంద్రాన్ని కోనేరు లక్ష్మణరావు విశ్వవిద్యాలయంలో చివరి సంవత్సరం చదువుతున్న వ్యవసాయ విద్యార్థులు మంగళవారం సందర్శించారు. ప్రోగ్రాం కోఆర్డినేటర్ డా డి. సుధారాణి కృషి విజ్ఞాన కేంద్రం విధుల వివరాలు, పనితీరు మరియు కేంద్రంలో జరుగుతున్న వరి, మినుము విత్తన ఉత్పత్తి గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ విభాగ శాస్త్రవేత్త డా నవీన్ పాల్గొన్నారు. **గుడ్లవల్లేరు:** మండలంలోని కవుతరం కానూరి దామోదరయ్య జిల్లా పరిషత్ హైస్కూల్ 9, 10, ఇంటర్మీడియట్ విద్యార్థులకు సమగ్ర శిక్ష మరియు లెర్నెట్ స్కిల్స్ వారి సహకారంతో ప్రధానోపాధ్యాయులు పద్మావతి ఆధ్వర్యంలో గుడ్లవల్లేరు ఇంజనీరింగ్ కాలేజీని మంగళవారం విద్యార్థులు సందర్శించారు. కాలేజీలోని ఎలక్ట్రానిక్స్ ల్యాబ్‌లో గల వివిధ రకాల ఎలక్ట్రానిక్స్ పరికరాలను వాటి ఉపయోగాలను ఇంజనీరింగ్ కాలేజ్ సిబ్బంది విద్యార్థులకు వివరించారు.

ఈ కార్యక్రమంలో ఒకేషనల్ కోఆర్డినేటర్ ఎం గురవయ్య, ఉపాధ్యాయులు ఆర్ పి. మనోహర్, జి శ్రీనివాస్ రావు పాల్గొన్నారు.

ఎంపిని కలిసిన గొల్లపూడి పాత రైల్వే కట్ట వాసులు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : గొల్లపూడి ప్రాంతంలోని రామరాజ్యనగర్ పాత రైల్వే కట్ట దగ్గర నివాసం ఉంటున్న తమ ఇళ్ల రైల్వే అధికారులు తొలగించకుండా చూడాలని ఆ ప్రాంత నివాసితులు పదుల సంఖ్యలో మంగళవారం గురునానక్ కాలనీలోని విజయవాడ పార్లమెంట్ కార్యాలయంలో ఎంపి కేశినేని శివనాథ్ (చిన్ని)ను కలిసి వారి బాధ వెళ్ళబోసుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ గోపాలకృష్ణ, గొల్లపూడి మండలం మాజీ వైస్ ప్రెసిడెంట్ నాగరాజు, మండల మాజీ ఎంపిపి జగన్ మోహన్, నివాసితులు మురళీకష్ణ, మన్ బోల్, రాజా, భాస్కర్, యల్లాయమ్మ పాల్గొన్నారు.

వసతుల కల్పనకు ప్రత్యేక బృందం : ఎంఎల్‌ఎ

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సమన్వయంతో ముందుకు వెళ్దామని కూటమినేతల సమావేశంలో ఎమ్మెల్యే సుజనా చౌదరి అన్నారు. మంగళవారం పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) కూటమి నేతలు, కార్యకర్తలతో భవానీపురంలోని ఎన్‌డిఎ కార్యాలయంలో మంగళవారం సమావేశమయ్యారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం సుజన చౌదరి మాట్లాడుతూ నియోజకవర్గ అభివృద్ధి కోసం సమగ్ర ప్రణాళికను సిద్ధం చేస్తున్నట్లు తెలిపారు. విద్యా, వైద్యం, మౌలిక సదుపాయాల కల్పన కోసం ప్రత్యేక బృందాన్ని కూడా ఏర్పాటు చేశామన్నారు. పదిమంది విశ్రాంత ఐఎఎస్‌ల బృందం క్షేత్రస్థాయిలో పర్యటించి అంగన్వాడీలు, ప్రైమరీ పాఠశాలల్లో పర్యటించి ప్లే స్కూల్ చిన్నారులకు, బాల బాలికలకు, ఆహ్లాదకరమైన వాతావరణంలో విద్యను అందించడం, గర్భిణులకు అందించవలసిన పోషకాహారం, సులభతరమైన కాన్పుల కోసం మెటర్నిటీ వైద్యశాలలను కుడా ఏర్పాటు చేస్తున్నామని సుజనా తెలిపారు. జిల్లా బిజెపి అధ్యక్షులు అడ్డూరి శ్రీరామ్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో కార్పొరేటర్ ఉమ్మడి వెంకటేశ్వరరావు (చంటి), కూటమినేతలు షేక్ బాజీ, పైలా సోమినాయుడు, బుల్లా విజయ్, డివిజన్ల అధ్యక్షులు పాల్గొన్నారు.

మెట్ల పనులు ప్రారంభం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక 51వ డివిజన్‌లోని రాయన చిట్టిబాబు వీధి, పితాని అప్పలస్వామి వీధి కొండపైన సెప్టెంబర్ నెలలో కురిసిన వర్షాలకు పూర్తిగా కృంగిపోయిన మెట్ల పనులను 51వ డివిజన్ కార్పొరేటర్ మరుపిళ్ళ రాజేష్ మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ మెట్లు దెబ్బతినడంతో రాకపోకలకు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, ఈ విషయమై తాను ప్రత్యేక చొరవ చూపి మెట్ల పనులను ప్రారంభించినట్లు వివరించారు. మెట్లు, కాలువ పనులు త్వరితగతిన పూర్తయ్యేలా చూడాలని అధికారులు, కాంట్రాక్టర్లకు తెలిపారు. ఈ సందర్భంగా స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో పిళ్ళా ఆనంద్ కుమార్, వెంపాడ దుర్గారావు (బుజ్జి), గోగుల నాగరాజు, విఎంసి అధికారులు, కాంట్రాక్టర్, స్థానికులు పాల్గొన్నారు.

లైఫియన్ ఫార్మా నూతన కేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - హెల్త్ యూనివర్సిటీ : లైఫియన్ ఫార్మా సంస్థ అధ్వర్యంలో నూతనంగా తయారీ కేంద్రాన్ని ప్రారంభించినట్లు సంస్థ డైరెక్టర్ ఎం.వి.రామకృష్ణ తెలిపారు. నగరంలోని ఓ హోటల్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. 2025 నాటికి పూర్తి స్థాయి వాణిజ్య ఉత్పత్తిని సాధించే దిశగా ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలిపారు. ఔషధాల కోసం కీలకమైన ముడి పదార్థాల దేశీయ ఉత్పత్తిని పెంపొందించడం కోసం కాకినాడలో యూనిట్ ప్రారంభించినట్లు తెలిపారు. రానున్న కాలంలో ఔషద తయారీ రంగంలో కేంద్ర బిందువుగా నిలిపే లక్ష్యంతో భాగంగా ఇదో కీలక పరిణామం అన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కంపెనీ ప్రతినిధులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులకు పరిహారమివ్వాలి: డి.వి.కృష్ణ

ప్రజాశక్తి - వత్సవాయి : ఇటీవల కురిసిన అకాల వర్షాల్లో వరదల కారణంగా నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిపరిహారం అందజేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి డి.వి.కృష్ణ డిమాండ్ చేశారు. మండల కేంద్రమైన వత్సవాయి మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులు వరదల వల్ల నష్టపోయి తీవ్ర ఇబ్బందులనెదుర్కొంటున్నారన్నారు. వారందరికీ నష్టపరిహారం ప్రభుత్వం వెంటనే అందించాలని డిమాండ్ చేశారు. తమ భూముల్లో ఇసుక మేట వేసి పంటలు దెబ్బతిన్నాయని, పంట కోల్పోయామని, మేటలు వేసిన ఇసుక తొలగించేందుకు మరింత ఖర్చును భరించాల్సి పరిస్థితులు రైతులు ఎదుర్కొన్నారని అన్నారు. ప్రభుత్వం బాధితుల కుటుంబానికి పంట నష్పరిహారం అందేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎన్‌సిహెచ్.శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులు సిహెచ్.సైదులు, మండల కార్యదర్శి టి.రమేష్, సిహెచ్.హనుమంతరావు బి.రాము, కె.కొండయ్య, ఎస్.రవి,పి.కోటేశ్వరరావు ఆర్.సుదర్శన్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న డి.వి.కృష్ణ

మహిళా సాధికారతతోనే దేశం సుభిక్షం

మాట్లాడుతున్న డాక్టర్ వర్షా పాటిల్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్త్రీలు అన్ని రంగాల్లో ముందుం డాలని, స్త్రీ సాధికారత సాధించి నప్పుడే దేశం సుభిక్షంగా ఉంటుందని ప్రముఖ గైనకాలజిస్ట్, ప్రసూతి వైద్యులు, లాపరోస్కోపిక్ సర్జన్ డాక్టర్ వర్షా పాటిల్ అన్నారు. కొత్తపేటలో గల పొట్టి శ్రీరాములు చలవాది మల్లికార్జునరావు కాలేజీ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీలోని ఇంటర్నల్ కంప్లైన్స్ కమిటీ (ఐ.సి.సి) సెల్ ఆధ్వర్యంలో మంగళవారం సెమినార్ నిర్వహించారు. కన్వీనర్ డాక్టర్ ఎ.రమాదేవి అధ్యక్షతన ఇంజనీరింగ్ ప్రథమ సంవత్సరం విద్యార్థినులకు యుక్త వయస్సులోని బాలికలకు సాధికారత అనే అంశంపై ఈ సెమినార్ నిర్వహించారు. డాక్టర్ వర్షా పాటిల్ విద్యార్థినులు ప్రతినిత్యం ఎదుర్కొనే రుతుక్రమం, జీవనశైలిలోని మార్పులు, ఎదురయ్యే వివిధ రుగ్మతలు, మానసిక శ్రేయస్సును పెంపొందించుకునే విధి విధానాలను గూర్చి ఎంతో చక్కగా వివరించారు. యుక్త వయస్సు అనేది మధ్య జీవిత దశ అని పరిపక్వతకు దారితీసే అతి ముఖ్యమైన వయస్సు అని శారీరక, భావోద్వేగ మార్పులను కలిగి ఉంటుందని తెలిపారు. ఈ కాలంలో సంభవించే సంక్లిష్ట జీవ సంబంధమైన పెరుగుదల, సామాజిక పాత్ర పరివ ర్తనలను ప్రతిబింబించేలా సాంప్రదాయకంగా యవ్వనం ఉండాలని, మంచి నిర్ణయాల ద్వారా సాధికారత సాధిం చాలని విద్యార్థినులకు తెలిపారు. అనంతరం ఐసిసి సభ్యులు వర్షా పాటిల్‌ను సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐసిసి సభ్యులు, మహిళా అధ్యాపకులు , విద్యార్థులు పాల్గొన్నారు.

ఇంద్రకీలాద్రి అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి - వన్‌టౌన్ : ఇంద్రకీలాద్రిపై దుర్గా మల్లేశ్వరస్వామి దేవస్థానంలో చేయవలసిన అభివృద్ధి కార్యక్రమాలను పశ్చిమ శాసనసభ్యులు యలమంచిలి సత్యనారాయణ (సుజన చౌదరి) పరిశీలించారు. ఆలయ ఇఒ కెఎస్ రామారావు, ఇతర ఉన్నతాధికారులతో కలిసి ఇఒ కార్యాలయంలో ఎంఎల్‌ఎ సుజనా మంగళవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో రూపొందించిన దుర్గగుడి మాస్టర్ ప్లాన్‌ను పరిశీలించామని ఆలయ అభివృద్ధికి అవసరమయ్యే సలహాలను, సూచనలను పరిగణనలోకి తీసుకుంటామన్నారు. అధికారుల, ప్రజాప్రతినిధుల అందరి సమన్వయంతో దసరా ఉత్సవాలను విజయవంతం చేశామన్నారు. త్వరలో జరగబోయే భవానీ దీక్షా విరమణలు కూడా విజయవంతంగా నిర్వహిస్తామన్నారు. భవానీలకు, యాత్రికులకు ఎటువంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. రానున్న ఐదేళ్ల కాలంలో అమ్మవారి ఆశీస్సులతో ఇంద్రకీలాద్రిని, పశ్చిమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేస్తామన్నారు. వెస్ట్‌ను బెస్ట్‌గా మార్చి ఆదర్శ నియోజవర్గంగా తీర్చుదిద్దుతామని ఎంఎల్‌ఎ సుజనా చౌదరి తెలిపారు. అనంతరం దుర్గమ్మను దర్శించుకుని తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. ఆలయ ఇఒ కెఎస్ రామారావు స్వాగతం పలికి, వేద పండితులు ఆశీర్వచనాలను అందజేశారు.

ఇంద్రకీలాద్రి పనులపై ఆలయ ఇఓ కెఎస్ రామారావుతో సమీక్షిస్తున్న ఎమ్మెల్యే సుజనా చౌదరి

రాకేష్ పబ్లిక్ స్కూల్లో పట్టభద్రుల ఓటు నమోదు

ప్రజాశక్తి - వన్‌టౌన్ : స్థానిక కేఎల్ రావు నగర్ రాకేష్ పబ్లిక్ స్కూల్ వద్ద పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తమ ఓటు వేయడానికి, ఓటరుగా నమోదు చేసుకోవడానికి కావలసిన, దరఖాస్తు ఫారాలను ఉచితంగా మా స్కూల్ వద్ద ఇవ్వడం జరుగుతుందని, పూర్తిచేసిన అప్లికేషన్లను కెఎల్.రావు నగర్‌లో గల రాకేష్ పబ్లిక్ స్కూల్‌లో ఇస్తే ఆన్‌లైన్ చేయబడతాయని, కావున పట్టభద్రులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాల్సిందిగా ఆ పాఠశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి.రావ్ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈ దరఖాస్తు ఫారంతో పాటు డిగ్రీ ప్రొవిజినల్ లేదా ఒడి, ఆధార్, ఓటర్ కార్డు జతచేసి ఇవ్వాలన్నారు. పట్టభద్రులు 2021 నవంబర్‌కు ముందుగా డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటర్‌గా నమోదు చేసుకోవడానికి అర్హులని తెలిపారు.

మున్సిపాలిటీ సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య

సదుపాయాల కల్పనకు కృషి

ప్రజాశక్తి - నందిగామ : గత టిడిపి హయాంలో నందిగామ ను అభివద్ధి పథంలో నడిపించామని నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు. మంగళవారం స్థానిక బాబు జగజీవన్ రావు భవనంలో నందిగామ పురపాలక కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ మాట్లాడుతూ నందిగామ మున్సిపాలిటీ అభివృద్ధి తన లక్ష్యమని పేర్కొన్నారు. దానికి కావలసిన విధంగా మౌలిక వసతులు సదుపాయాల కల్పనకు కూటమి ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. నందిగామ పట్టణంలో పూర్తిగా అన్ని రోడ్లను సిసి రోడ్లుగా నిర్మాణం చేయటమే లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఇవి రమణ బాబు, అధికారులు, కౌన్సిలర్లు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ధర్నా

ప్రజాశక్తి - కంచికచర్ల, తిరువూరు : విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరుతూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో మంగళవారం తిరువూరు, కంచికచర్ల తహశీల్దార్ కార్యాలయాల వద్ద ధర్నా నిర్వహించారు. వేర్వేరు చోట్ల జరిగిన ఈ ధర్నాల్లో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపినాయక్, జిల్లా కార్యదర్శి చిమట వెంకటేశ్వరరావు మాట్లాడారు. కంచికచర్ల మండలం వ్యాప్తంగా ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పాఠశాలల్లో సర్వే నిర్వహించినట్లు తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు సదుపాయాలు కల్పించి, పెండింగ్‌లో ఉన్న తల్లికి వందనం, విద్యాదివేన, వసతి దీవెన బకాయిలు ఇవ్వాలని, పెండింగ్‌లో ఉన్న పాఠ్యపుస్తకాలు, విద్యాకానుక, ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీటితోపాటు నాడు – నేడు పనులు వెంటనే పూర్తి చేయాలని కోరారు. ప్రభుత్వ, ప్రైవేటు, కార్పొరేట్ విద్యాసంస్థలు విద్యార్థులు దగ్గర నుండి వేలకు వేలు ఫీజులు వసూలు చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వ విద్యాసంస్థల్లో మధ్యాహ్న భోజన పథకంలో నాణ్యత పాటించి సన్న బియ్యం సరఫరా చేయాలన్నారు. జిల్లా వ్యాప్తంగా ప్రారంభం కాని సంక్షేమ హాస్టల్స్‌ను కూడా వెంటనే ప్రారంభించాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కాస్మోటిక్ ఛార్జీలు విడుదల చేయాలని, సంక్షేమ హాస్టల్‌లో కూడా నాడు- నేడు పనులు ప్రారంభించాలని విజ్ఞప్తి చేశారు. క్రిష్ణ యూనివర్సిటీ పరిధిలో ఉన్న డిగ్రీ ఫైనల్ ఇయర్ విద్యార్థులకు మెగా సప్లిమెంటరీ నిర్వహించాలని, యూనివర్సిటీలో జరుగుతున్న తప్పిదాలపై జిల్లా అధికారులు సమగ్రమైన విచారణ జరిపించాలన్నారు. ప్రభుత్వ పాలిటెక్నిక్, ఐటిఐ, గురుకుల, పాఠశాలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులు భర్తీ చేయాలని. జిల్లా వ్యాప్తంగా ఉన్న ఎంఇఒ, డివైఇఒ పోస్టులు భర్తీ చేయాలనీ, ఖాళీగా ఉన్న వార్డెన్ పోస్టు వర్కర్స్, పోస్టులు భర్తీ చేయాలి. హాస్టల్‌లో విద్యార్థులు సమస్యలు పరిష్కరించాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేసే కార్పొరేట్ విద్యాసంస్థలపై చర్యలు తీసుకోవాలనీ డిమాండ్ చేశారు. ఈ సమస్య పరిష్కరించకపోతే శాసనమండలి, శాసనసభ్యుల, కార్యాలయలు దగ్గర విద్యార్థులును కలుపుకొని ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. తిరువూరులో ముందుగా బోసుబొమ్మ సెంటర్ నుండి విద్యార్థులు మెయిన్ రోడ్డు మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. కంచికచర్లలో మండల నాయకులు మాధవ్, గోపి, ప్రేమ కుమార్, వెంకటేష్, హుస్సేన్ పాల్గొన్నారు. తిరువూరులో ఎస్ఎఫ్ఐ నాయకులు సిహెచ్.మోహన్ కృష్ణ, ప్రసాద్, కార్తీక్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

కంచికచర్ల తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

తిరువూరు తహశీల్దార్ కార్యాలయం వద్ద...

రక్తదానం ప్రాణదానంతో సమానం : ఎస్పి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా)

రక్తదానం ప్రాణదానంతో సమానమని జిల్లా ఎస్పి ఆర్.గంగాధరరావు అన్నారు. పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవ కార్యక్రమాల్లో భాగంగా పోలీస్ కల్యాణ మండపంలో ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ఎస్పీ మంగళవారం ప్రారంభించారు. అనంతరం ఎస్పి మాట్లాడుతూ ప్రజల రక్షణకై, అసాంఘిక శక్తుల అణచివేతలో ఎందరో పోలీసులు తమ ప్రాణాలను ఫణంగా పెట్టి అమరులయ్యారని, వారి త్యాగాలను స్మరించుకుంటూ ఈ నెల 31వ తేదీ వరకు పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. రక్తం సమయానికి అందక ఎంతోమంది ప్రాణాలు కోల్పోతున్నరన్నారు. ప్రత్యామ్నాయం లేని రక్తదానం చేయడానికి ఉత్సాహం కనబరుస్తున్న ప్రజలకు, పోలీస్ సిబ్బందికి అభినందనలు తెలిపారు. క్షణం తీరిక లేకుండా నిర్వహించే విధుల కారణంగా ఎంతోమంది పోలీసు అధికారులు, సిబ్బంది వారి ఆరోగ్యం పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ సరైన సమయానికి వైద్య పరీక్షలు నిర్వహించుకోకపోవడం వల్ల అనారోగ్య సమస్యలతో సతమతమవుతూ ఉంటారని అలాకాకుండా సంవత్సరంలో రెండుసార్లు పూర్తి వైద్య పరీక్షలు చేయించుకుంటే ఎప్పటికప్పుడు వారి ఆరోగ్యం గూర్చి తెలుసుకుంటూ, దానికి అనుగుణంగా వైద్య చికిత్సలు తీసుకుంటూ ఉండాలన్నారు. అనంతరం రక్తదానం చేసిన వారికి ఎస్పీ చేతుల మీదుగా పండ్ల రసాలు, బిస్కెట్ ప్యాకెట్లు, ప్రశంసా పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ అడిషనల్ ఎస్పీ అడ్మిన్ బి.సత్యనారాయణ, బందరు డిఎస్పి అబ్దుల్ సుభాన్, ఏఆర్ డిఎస్పి వెంకటేశ్వరరావు, జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ డి.రాజశేఖర్, పోలీస్ వెల్ఫేర్ హాస్పటల్ డాక్టర్ వంశీకృష్ణ, చిలకలపూడి ఇన్స్పెక్టర్ అబ్దుల్ నబీ, స్పెషల్ బ్రాంచ్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

ఐసిఇయు గోడపత్రిక ఆవిష్కరణ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఇన్సూరెన్స్ కార్పొరేషన్ ఎంప్లాయిస్ యూనియన్ ఆధ్వర్యంలో మంగళవారం మచిలీపట్నం ఎల్ఐసి డివిజనల్ కార్యాలయలం వద్ద యూనియన్ జోనల్ మహాసభ వాల్‌పోస్టర్‌ను విడుదల చేశారు. ఈ సందర్భంగా యూనియన్ నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాలకు సంబంధించిన సౌత్ సెంట్రల్ జోనల్ ఫెడరేషన్ జోనల్ మహాసభలు నవంబర్ 19 వ తేదీ నుంచీ 21 వరకు జరుగుతాయన్నారు. మచిలీపట్నం నుండి ప్రతినిధులు ఈ మహాసభ కు హాజరు అవుతారని ఇన్సూరెన్స్ రంగానికి సంబంధించి రిక్రూట్మెంట్, పెన్షన్ ఆప్షన్ వంటి పలు సమస్యలు గురించి, బీమా ప్రీమియంపైన జిఎస్‌టి గురించి, బీమా చట్టాల సవరణ వలన కలిగే నష్టంపై చర్చించి భవిష్యత్తు కార్యాచరణ నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు జె.సుధాకర్, జి.కిషోర్ కుమార్, డి.వాసు, ఎల్.రాజశేఖర్, ఎ.శ్రీనివాసరావు, వై.స్వామినాథ్, ఎస్‌వి రత్నారావు, బిహెచ్ మాధుర్ పాల్గొన్నారు.

170 మందికి వైద్య పరీక్షలు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. శిబిరంలో సాధారణ వ్యాధులు, కిడ్నీ, ఎముకలు, గుండె శ్వాసకోశ వ్యాధులకు సంబంధించిన వైద్య పరీక్షలు నిర్వహించి ఉచిత మందులు పంపిణీ చేశారు. అలాగే ఎస్ఐఆర్ఎం హైస్కూల్ విద్యార్థిని విద్యార్థులకు 170 మందికి ఉచిత కంటి వైద్య పరీక్షలు నిర్వహించి 15 మందికి కళ్ల అద్దాలు అవసరమని గుర్తించారు. వీరికి ఏఆర్‌కె చౌదరి కుమారుడు శివ హర్ష జ్ఞాపకార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ, లయన్స్ క్లబ్ ప్రతినిధులు పెరుమాళ్ళు, వైపీసీ ప్రసాద్, పరంధామయ్య, రామకృష్ణ పాల్గొన్నారు.

ఖైదీల సంక్షేమానికి ప్రాధాన్యత

ప్రజాశక్తి-గన్నవరం: ఖైదీల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకుని లీగల్ సర్వీసెస్ సేవలు అందిస్తుందని జిల్లా లీగల్ సర్వీసెస్ సెక్రటరీ కేవీ.రామకృష్ణయ్య అన్నారు. మంగళవారం గన్నవరం సబ్ జైలును అయన సందర్శించారు. ఖైదీలతో మాట్లాడి వారి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. సబ్ జైలర్ బి.రాంబాబు, అడ్వకేట్ శారద, పిల్‌వి రామినేని రవిబాబు తదితరులు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు బీమా పాలసీ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండల కేంద్రమైన గుడ్లవల్లేరు గ్రామపంచాయతీ కాంట్రాక్టు పద్ధతిపై పని చేస్తున్న పారిశుధ్య సిబ్బందికి, గ్రీన్ అంబాసిడర్‌లకు బీమా పాలసీ ఏర్పాటు చేశారు. పోస్టల్ డిపార్ట్మెంట్ వారి సహకారంతో ప్రమాద బీమా రూ.10 లక్షలు గల కార్డులను పారిశుధ్య కార్మికులకు మంగళవారం అందజేశారు. ఈ కార్యక్రమంలోసబ్ పోస్టుమాస్టర్ రాజకుమార్, మండల పరిషత్ ఎఇ ఇమ్రాన్, పంచాయతీ కార్యదర్శి నరసింహారావు పాల్గొన్నారు.

గ్యార్మీ వేడుకలు

ప్రజాశక్తి-కంకిపాడు: తాడిగడప మున్సిపాలిటీ కానూరు మసీదు సెంటర్‌లో గ్యార్మీ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పెనమలూరు నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త దేవభక్తుని చక్రవర్తి పాల్గొని ప్రత్యేక ప్రార్ధనలు నిర్వహించారు. పండుగ శుభాకాంక్షలు తెలిపారు.



ఆయిల్ పామ్ సాగుతో ఆదాయం మెండు

ప్రజాశక్తి-చల్లపల్లి: ఆయిల్ ఫామ్ పంట రైతులకు సిరుల పంటని ఉండవల్లి ఆగ్రోస్ డిప్యూటీ జనరల్ మేనేజర్ బి.హరికృష్ణ తెలిపారు. వక్కలగడ్డలోని ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ వంట నూనెల స్వయం సమృద్ధి ధ్యేయంగా ఆయిల్ ఫామ్ తోటలను పెంచుటకు ప్రభుత్వం ఉద్యాన శాఖ ద్వారా రాయితీలు అందిస్తుందని తెలిపారు. పలు ప్రైవేట్ కంపెనీల ద్వారా రైతులకు ప్రోత్సాహాలు అందిస్తుందని వివరించారు. ఒక హెక్టారుకు అవసరమైన 143 మొక్కలను ప్రభుత్వం ఉచితంగా రైతులకు అందిస్తుందని తెలిపారు. హెక్టార్‌కు రూ.29 వేలు పూర్తిగా రాయితీ ఇస్తుందని తెలిపారు. అలాగే ఎరువులకు నాలుగు సంవత్సరముల వరకు ఒక హెక్టార్‌కు రూ.5,250, అంతర్ పంటకు డ్రిప్ ఇరిగేషన్ సిస్టంకు 90 శాతం రాయితీ ప్రభుత్వ ఇస్తుందని వివరించారు. ఉండబల్లి ఆగ్రోస్ ఆయిల్ ఫామ్ లో ప్రభుత్వం నిర్ణయించిన ధరలకు సొంత నర్సరీ నుండి నాణ్యమైన మొక్కలు సరఫరా చేయబడనని తెలిపారు. మొక్కలు నాటిన నుంచి 30 సంవత్సరాల పాటు రైతులకు సాగుకు సంబంధించిన సలహాలు సూచనలు సాంకేతిక సిబ్బంది ద్వారా తెలియజేయనున్నట్లు వివరించారు. రైతులకు అందుబాటులో గెలలు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి ఎలక్ట్రానిక్ కాటాల ద్వారా తూకం వేయబడునని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగులో రైతులకు శిక్ష కార్యక్రమం ఏర్పాటు చేసి పంటలు మేలుకొలను నేర్పించబడినది అన్నారు. నియోజకవర్గం లో అవనిగడ్డ, చల్లపల్లి, ఘంటసాల మండలంలో రైతులకు ఆయిల్ ఫామ్ మొక్కలు ఉచితంగా అందిస్తున్నట్లు ఆయన వివరించారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.

రూ.1.18 కోట్లతో రోడ్ల నిర్మాణం

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండలం బొబ్బర్లంకలో నూరు శాతం సీసీ రోడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ మాట్లాడుతూ పల్లెల అభివృద్ధికి నాంది పలికిన ఘనత కూటమి ప్రభుత్వం కే దక్కిందన్నారు ఉపాధి పథకం నిధులు సుమారు రూ.1.18 కోట్లతో నిర్మించే రోడ్లకు భూమిపూజ చేశారు. ఎన్డీయే ప్రభుత్వ సహకారంతో విస్తత గ్రామీణ అభివద్ధి చేస్తున్నట్లు బుద్ధప్రసాద్ తెలిపారు. పంచాయతీరాజ్ శాఖ డీఈఈ పగడాల సురేష్ బాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో రూ.30 కోట్లతో 50 కిలోమీటర్లు పొడవైన సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టినట్లు తెలిపారు. డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాలతో నాణ్యతా ప్రమాణాలతో పనులు పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి మల్లిఖార్జునరావు, టీడీపీ మండల అధ్యక్షులు నడకుదిటి జనార్ధనరావు తదితరులు పాల్గొన్నారు.

కరపత్రం విడుదల

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: ఎమ్మార్పీఎస్ 11వ వార్షిక మహాసభ నవంబర్ 5వ తేదీన విజయవాడలో నిర్వహించనున్నట్లు ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు కంచర్ల సుధాకర్ తెలిపారు. ఈ సందర్భంగా గుడ్లవల్లేరులో మంగళవారం కరపత్రాలను ఆవిష్కరించారు. మహాసభ విజయవాడలోని హనుమంతరావు గ్రంథాలయం వద్ద నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఎమ్మార్పీఎస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు ఉదయగిరి కృష్ణారావు, ప్రశాంతి, గంధం సైమన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పేలుతున్న టపాసుల ధరలు

ప్రజాశక్తి-గన్నవరం: దీపానికి పండుగ నేపథ్యంలో బాణసంచా విక్రయాలకు డిమాండ్ పెరిగింది. వ్యాపారులు అధిక రేట్లకు విక్రయిస్తున్నారు. టపాసుల వ్యాపారంలో దోపిడీకి తెర తీశారని విమర్శ ఉంది. తాత్కాలిక వ్యాపార షాపులకు లైసెన్సు కోసం ఒక్కొక్కరు 30 వేలకు పైగా చెల్లించారని తెలుస్తోంది. అధికార పార్టీకి చెందిన ఓ నేత చక్రం తిప్పాడని అంటున్నారు. డబ్బు మొత్తం అతనికి ఇస్తే అతనే అధికారులతో మాట్లాడుకుని మూడు రోజుల లైసెన్స్ తీసుకు వచ్చేలా ఏర్పాటులు చేశారని సమాచారం. ఇక షాపులో ఏర్పాటుపై అధికారులు తగు ఏర్పాట్లు చేపట్టారు. ఉంగుటూరు గన్నవరం ఆగిరిపల్లి, బాపులపాడు యవాడ రూరల్ మండల గ్రామాలతో పాటు విజయవాడ నగరం నుంచి టపాకాయలు కొనుగోలు చేసేందుకు చాలా ముంది గన్నవరానికి వస్తుం బారు. ఈ క్రమంలో పట్టణంలో దాదాపు బాజసంచా దుకాణాలకు అది కారులు అనుమతినిచ్చారు. పంచాయతీ, అగ్నిమాపక, రెవెన్యూ, విద్యుత్తు శాఖల నుంచి ఎన్వోసీలు తీసుకున్న వారితో పాటు గతంలో లైసెన్స్ కలిగిన వారికి ప్రాధాన్యం ఇచ్చారు. స్థానిక కోనాయి చెరువు సమీపంలోని ప్రైవేట్ లేఔట్లో ఈ దుకాణ సముదాయాన్ని పోలీసు, అగ్నిమాపక శాఖలతో కలిసి తహసీల్దార్ శివయ్య పరిశీలించి విక్రయదారులకు పలు సలహాలు, సూచనలు చేశారు.

స్వయం ఉపాధి కార్యక్రమాలు హర్షణీయం : దేవరపల్లి

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: రాష్ట్రంలో మహిళా సాధికారత లక్ష్యంగా ప్రభుత్వం మహిళకు స్వయం ఉపాధి కార్యక్రమాలు చేపట్టడం హర్షనీయమని ఎస్సీ,ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్ హస్త కళల అభివద్ధి సంస్థ ఆధ్వర్యంలో బందరు మండలం చిన్నాపురం గ్రామంలో ఎస్టీ కమ్యూనిటీ కమిటీ హాల్లో గుర్రపు డెక్క నుండి అలంకరణ ఇతర వస్తువుల తయారు చేసే విధానంపై మహిళలకు ఇస్తున్న శిక్షణా కేంద్రాన్ని సోమవారం సురేష్‌బాబు సందర్శించారు. అక్కడ మహిళలకు ఇస్తున్న శిక్షణ, తయారు చేస్తున్న వస్తువుల గురించి నిర్వాహకులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్‌బాబు మాట్లాడుతూ ప్రభుత్వం మహిళల నైపుణ్యానికి పదును పెట్టేలా శిక్షణ ఇచ్చి, స్వయం ఉపాధి అవకాశాలు కల్పించి సమాజంలో ఆత్మగౌరవం, స్వశక్తితో జీవించేలా చేయటం ప్రశంసనీయమన్నారు. చెరువులు ,కాలువలలో గుర్రపుడెక్క పూడిక వల్ల వర్షాకాలంలో అనేక తీవ్ర సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుందని అలాంటి గుర్రపు డెక్క ను పర్యావరణానికి నష్టం కలిగించని విధంగా వస్తువులను తయారు చేయాలని ఆలోచన స్ఫూర్తి దాయకమన్నారు. మహిళలు తయారు చేసిన వస్తువులు ప్రతి ఒక్కరికి సరసమైన ధరల్లో అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని,ఈ తరహా శిక్షణా కేంద్రాలు ప్రతి నియోజకవర్గానికి ఒకటి ఏర్పాటు చేయాలని సురేష్ బాబు ప్రభుత్వాన్ని కోరారు. గుర్రపు డెక్క తో తయారుచేసిన అలంకరణ సామాగ్రి అబ్బురపరిచేవిగా ఉన్నాయన్నారు. ఈ నైపుణ్య శిక్షణ కేంద్రం కృష్ణాజిల్లా చిన్నాపురంలో ఏర్పాటు చేసిన కలెక్టర్‌ను సురేష్‌బాబు అభినందించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎస్టీ సంఘ నేత తుపాకుల చంద్రశేఖరరావు, నిర్వాహకులు కారిచర్ల వంశీ, డిజైనర్లు రీటా దాస్, పంకజ్, బిపుల్ తదితరులు పాల్గొన్నారు.

ఆడ పిల్లల రక్షణ, చదువు మనందరి కర్తవ్యం

జిల్లా మహిళా, శిశుసంక్షేమ, సాధికారత అధికారి జి.ఉమాదేవి

ప్రజాశక్తి - విజయవాడ : ఆడపిల్లల రక్షణ, చదువు మనందరి కర్తవ్యమని.. ఆడపిల్లలు ఉన్నతంగా ఎదిగేందుకు, మనం తోడుగా నిలవాలని జిల్లా మహిళా, శిశుసంక్షేమ, సాధికారత అధికారి జి.ఉమాదేవి అన్నారు. విజయవాడ రూరల్ ఐసిడిఎస్ ప్రాజెక్టు పరిధిలోని ఆటోనగర్ అంగన్వాడీ కేంద్రంలో మంగళవారం బేటీ బచావో.. బేటా పఢావో కార్యక్రమం కింద కిశోర బాలికలు, మహిళా సంరక్షణ కార్యదర్శులు, ఎఎన్ఎం, అంగన్వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ బాల్యవివాహాలు జరగకుండా చూడాలని ఈ విషయంలో తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలని అన్నారు. బాల్య వివాహాల వల్ల వచ్చే అనర్థాలను తెలియజేయాలన్నారు. సిడిపిఒ జి.మంగమ్మ మాట్లాడుతూ బాల్య వివాహాలకు కారణమైన వారిపై చట్టపరంగా చర్యలు ఉంటాయన్నారు. పోక్సో చట్టంతో పాటు గుడ్ టచ్, బ్యాడ్ టచ్ గురించి డిసిపిఒ రాజేశ్వరరావు వివరించారు. విద్యార్థులు ప్రలోభాలకు గురికాకుండా చదువుపై దృష్టిపెట్టి, ఉన్నత భవిష్యత్తు దిశగా అడుగులు వేయాలన్నారు. హెల్ప్‌లైన్ నంబర్లు (1098, 100, 112, 181, 101) గురించి కూడా వివరించారు. వన్‌స్టాప్ సెంటర్ ఎస్ఎ వరలక్ష్మి మాట్లాడుతూ అబ్బాయి, అమ్మాయి అనే తేడా లేకుండా ఇద్దరినీ సమానంగా చూడాలన్నారు. పిల్లలు మానసికంగా బలంగా ఉండేలా ఒత్తిడికి గురికాకుండా ఎప్పటిపని అప్పుడు పూర్తిచేసుకోవాలని సైకాలజిస్ట్ కె.సునీత రాకేశ్ తెలిపారు. కార్యక్రమంలో ఐసిడిఎస్ సిబ్బంది, సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు.

తొలగించిన కార్మికులను తిరిగి తీసుకోవాలి

ఎంఇఒ పద్మకు వినతిపత్రం అందజేస్తున్న సిఐటియు నాయకులు

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ మండలంలో తొలగించిన మధ్యాహ్న భోజనం ఏజెన్సీ కార్మికులను వెంటనే విధుల్లోకి తీసుకోవాలని నందిగామ మండల విద్యాశాఖ అధికారి పద్మకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్ మాట్లాడుతూ 23 సంవత్సరాలు నుండి మధ్యాహ్నం భోజనం ఏజెన్సీ నిర్వహిస్తున్న నందిగామ మండలం రాఘవాపురం, లింగాలపాడు, అంబారుపేట, పెద్దవరం కేతవీరునిపాడు గ్రామాల్లో ఏజెన్సీ రాజకీయ వేధింపులతో తొలగించారని, గత 23 సంవత్సరాల నుంచి పని చేస్తున్న వారిని కనీసం ఒక తప్పు కూడా చూపించకుండా నిబంధనల ప్రకారం స్కూల్లో వంటను పరిశీలించకుండా కావాలని కక్షపూరితంగా వంట ఏజెన్సీని తొలగించటం దుర్మార్గమని ఆందోళన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తిరిగి ఎక్కడైతే ఏజెన్సీలు తొలగించారో వాళ్లని వెంటనే విధుల్లోకి తీసుకోవాలని లేని యెడల ఈ ఉద్యమం పెద్ద ఎత్తున అన్ని సంఘాలను కలుపుకొని ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజన వర్కర్స్ యూనియన్ నాయకులు వేల్పుల ఏసోబు, ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు గోపి నాయక్, సిఐటి నాయకులు షేక్ హుస్సేన్, నాగేంద్రం, తొలగించిన కార్మికులు పాల్గొన్నారు.

అనాథాశ్రమాన్ని సందర్శించిన సివిల్ జడ్జి

బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు మర్సకట్ల కుమార్, మాజీ అధ్యక్షులు రాజవరపు శ్రీనివాసరావు, న్యాయవాది మాలవతు రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జన్మభూమి రోడ్డులోని భగవాన్ శ్రీ రమణ మహర్షి అనాథాశ్రమాన్ని స్థానిక అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఏ సింధూర మంగళవారం సందర్శించారు. జిల్లా లీగల్ సర్వీస్ అథారిటీ ఆదేశానుసారం అనాథాశ్రమంలో అందుతున్న సేవలు, సదుపాయాలను జడ్జి పరిశీలించారు. ఆశ్రమంలోని అనాథలకు, వృద్ధులకు ఎలాంటి సమయంలో ఏ అవసరం వచ్చినా న్యాయవాదులతో కలిసి తాను సైతం అండగా ఉంటామని జడ్జి పేర్కొన్నారు. అనంతరం వికలాంగులకు, వద్ధులకు, అనాథలకు ప్రముఖ న్యాయవాదులతో కలిసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో తిరువూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకదాని లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి షేక్ గౌసుద్దీన్,

రోగులకు సత్వర సేవలందించాలి : ఎంఎల్ఎ

సమావేశంలో మాట్లాడుతున్న ఎంఎల్ఎ కొలికపూడి

ప్రజాశక్తి - తిరువూరు : ప్రభుత్వాసుపత్రికి వచ్చే రోగులకు సత్వర వైద్యసేవలందించాలని ఎంఎల్ఎ కొలికపూడి శ్రీనివాసరావు వైద్యులకు సూచించారు. తిరువూరు కమ్యూనిటీ ఆసుపత్రిలో మంగళవారం అభివృద్ధి కమిటీ సమావేశం ఎంఎల్ఎ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఎంఎల్ఎ మాట్లాడుతూ తిరువూరు ప్రాంతంలో ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు జరుగుతూ చికిత్స నిమిత్తం క్షతగాత్రులు ఆసుపత్రికి వస్తున్నందున ఆర్థోపెడిక్ సర్జన్‌ను నియమించాలని ప్రభుత్వానికి సిఫారసు చేస్తానన్నారు. ఆపరేషన్ థియేటర్లో, ఇతర విభాగాల్లో ఆధునిక వైద్యపరికరాల ఏర్పాటు నిధులు మంజూరు చేయిస్తానని చెప్పారు. ఆసుపత్రిలో నెలకొన్న సమస్యలను ఆసుపత్రి సూపరింటెండెంట్ గార్గేయ వివరించారు. ఈ సమావేశంలో అభివృద్ధి కమిటీ వైస్ చైర్మన్ సూరపనేని జయసింహా, సభ్యులు ఆకుల దుర్గాప్రసాద్, మామిడి వెంకటమ్మ, నగరపంచా యతీ కమిషనర్ లోవరాజు పాల్గొన్నారు.

దేవస్థానంలో బహిరంగ వేలం

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని తిరుమలగిరి గ్రామంలో గల శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దేవస్థానానికి సంబంధించిన వివిధ లైసెన్స్ హక్కులకు మంగళవారం ఉదయం నందిగామ డివిజన్ తనిఖీదారు పవన్ కళ్యాణ్, పాటదారుల సమక్షంలో బహిరంగ వేలం నిర్వహించారు. ఈ సందర్భంగా పూజలదొడ్డిలో పూజా సామాగ్రి అమ్ముకొని హక్కు లైసెన్స్‌కు రూ.8,05,000, పొంగల్ షెడ్డులో గ్యాస్ రుసుము వసూలు చేసుకుని లైసెన్స్ హక్కుకు రూ.110000, భక్తులు సమర్పించే పాలు బియ్యం, నెయ్యి వగైరాలు పోగు చేసుకొని హక్కు లైసెన్స్ రూ.13,60,000 వెరసి రూ.22,75,000 ఆదాయం చేకూరింది. ఇది గత సంవత్సరం కంటే రూ.1,50,000 అదనపు ఆదాయం చేకూరుందని, మిగిలిన లైసెన్సు హక్కులకు పాటదారులు ఎవరూ రానందున వాయిదా వేశామని ఆలయ సహాయ కమిషనర్, ఇఒ-ఎంకెటిఎన్ వరప్రసాద్ తెలిపారు. **నందిగామ :** మండలంలోని అంబారుపేట గ్రామంలో శ్రీ సత్యమ్మ అమ్మవారి ఆలయ ప్రాంగణంలో నవంబర్ 2న కొబ్బరికాయలు, నిమ్మకాయలు వగైరా పూజా సామాగ్రి యాత్రికులు సమర్పించిన చీరలు, జాకెట్ ముక్కలు అమ్ముకునే హక్కుకు టెండర్ కం బహిరంగ వేలం పాట నిర్వహించనున్నట్లు ఆలయ ఇఒ గెల్లి హరి గోపీనాథ్ బాబు తెలిపారు. దేవాదాయ శాఖ నిబంధనలకు అనుగుణంగా ఉదయం 11 గంటలకు జరిగే వేలం ఉంటుందన్నారు.

రక్తదాన శిబిరం

ప్రజాశక్తి - మైలవరం : రక్తదానం ప్రాణదానంతో సమానమని ఎల్‌బిఆర్‌సిఇ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కె.అప్పారావు అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ యూనిట్, ఆంధ్ర హాస్పిటల్ భవానీపురం వారి సౌజన్యంతో మంగళవారం స్థానిక ఎల్‌బిఆర్‌సిఇ కళాశాలలో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు, ఆరోగ్యవంతులుగా ఉన్న యువతీ యువకులు స్వచ్ఛందంగా రక్తదానం చేసేందుకు ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి రక్తం దానం చేయడం వల్ల ఆరోగ్యానికి మంచిదని శరీరంలో కొత్త రక్తం ఉత్పత్తి కావడానికి ఉపయోగపడుతుందన్నారు. 70 మంది విద్యార్థులు రక్తదానం చేశారన్నారు. ఆంధ్ర హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అచ్యుత్ బాబు., వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.రమేష్ రెడ్డి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి డాక్టర్ బి.శివహరి ప్రసాద్ ఎం.శ్రీనివాసరావు, ఎల్.నరేంద్ర, విద్యార్థులు పాల్గొన్నారు.

కాలుష్య నియంత్రణపై కళల ద్వారా అవగాహన కల్పిస్తున్న కళాకారులు

పర్యావరణంపై కళాజాతా ప్రదర్శన

ప్రజాశక్తి - మైలవరం : ఆంధ్రప్రదేశ్ కాలుష్య నియంత్రణ మండలి వారి ఆధ్వర్యంలో దీపావళి పండుగ సందర్భంగా మంగళవారం మైలవరంలో పర్యావరణ పరిరక్షణపై కళాజాతా ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా పర్యావరణ హిత దీపావళిని జరుపుకోవాలని కళాజాత బృంద సభ్యులు సూచించారు. భారీ పేలుడు సంభవించే బాణసంచా వాడకూడదని ఓజోన్ పొరను కాపాడుకోవడానికి తీసుకోవాల్సిన జాగ్రత్తలు, ప్లాస్టిక్ కవర్ల నిషేధం, పాటలతో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎం.ప్రసాద్ బాబు, ఎం.రతన రాజు, ఎం.లక్ష్మి పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారమివ్వాలి

ప్రజాశక్తి - నందిగామ :

జగ్గయ్యపేట నియోజకవర్గంలో ఇటీవల వచ్చిన వరదల్లో ఇసుక మేట వేసిన పొలాలు, భూమి కోతకు గురైన వ్యవసాయ భూములకు ప్రభుత్వ నష్టపరిహారం గురించి నందిగామ ఆర్.డి.ఓ బాలకృష్ణకు మంగళవారం జగ్గయ్యపేట నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మొత్తం 1081 ఎకరాలలో నష్టం వాటిల్లిందన్నారు. మేటలు వేసిన పొలాలకు ఎకరానికి రూ.లక్ష చొప్పున నష్టపరిహారం, మిషన్‌తో లోడింగ్ చేయించుకొనే అవకాశం రైతులకు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఎంపిపిలు మార్కపూడి గాంధీ, రమాదేవి, కెడిసిసి బ్యాంక్ మాజీ డైరెక్టర్ కొమ్మినేని రవిశంకర్, జడ్పిటిసి ఏసుపోగు దేవమణి, వైస్ ఎంపిపి కాటేపల్లి రామలక్ష్మి- రవి, తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌డిఒకు వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

స్థలాన్ని పరిశీలించిన రాజారావు, తదితరులు

వెల్లటూరులో మినీ లెదర్ పార్క్ పనులు ప్రారంభించాలి

ప్రజాశక్తి - జి.కొండూరు : వెల్లటూరులో మినీ లెదర్ పార్క్ పనులు వెంటనే ప్రారంభించాలని రాష్ట్ర చర్మకార అభివృద్ధి సంస్థ అధ్యక్షులు బల్లారాజారావు కోరారు. మండలంలోని వెల్లటూరు గ్రామంలో లెదర్ పార్క్ నిర్మాణం కోసం కేటాయించిన స్థలాన్ని మంగళవారం సందర్శించారు. కేంద్ర ప్రభుత్వం పిఎం అజయ్ పథకం కింద రూ.5.30 కోట్ల నిధులను గత మార్చి నెలలో మంజూరు చేసిందన్నారు. కానీ గత ప్రభుత్వం లెదర్ పార్క్ పనులను ప్రారంభించ లేదన్నారు. రాష్ట్రవ్యాప్తంగా లెదర్ పార్కుల నిర్మాణానికి కేటాయించిన భూముల్లో పనులు మొదలు పెట్టాలని వేలాది మంది చర్మకారుల కుటుంబాలకు జీవనోపాధి కల్పించాలని కోరారు.

డ్రైనేజీకి సిమెంట్ తూముల ఏర్పాటు

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేటలోని బిసి కాలనీలో డ్రైనేజీ నీటిని మళ్లించేందుకు తూములు ఏర్పాటు చేశారు. ఇటీవల కురిసిన వర్షాల ప్రభావంతో మురుగుతో నిండి నిరుపయోగంగా మారిన డ్రైనేజీ వ్యవస్థను బాగుచేసేందుకు ఈ తూములు ఏర్పాటు చేసినట్లు ఇఒపిఆర్‌డి కె.హరికృష్ణ తెలిపారు.

అక్రమంగా బెల్ట్‌షాపు నిర్వహిస్తున్న వ్యక్తి అరెస్టు

ప్రజాశక్తి - తిరువూరు : అక్రమంగా బెల్ట్‌షాప్ నిర్వహిస్తున్న వ్యక్తిని అరెస్టు చేసి నట్లు ఎస్ఐ సత్య నారాయణ తెలిపారు. తిరువూరు మండలంలోని వామకుంట్ల గ్రామానికి చెందిన బండి నాగేశ్వరావు బెల్టు షాపు నిర్వహిస్తున్నాడని వచ్చిన సమాచారం మేరకు మంగళవారం సాయంత్రం సిబ్బందితో వెళ్లి దాడిచేసి అతని వద్ద నుండి 16 బాటిల్స్ స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ఎస్ఐ తెలిపారు.

తెలంగాణ మంత్రిని కలిసిన సామినేని

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : తెలంగాణ రాష్ట్రంలోని ఒక ప్రైవేట్ కార్యక్రమంలో మంగళవారం తెలంగాణ రాష్ట్రఇన్ఫర్మేషన్ టెక్నాలజీ, ఎలక్ట్రానిక్స్, కమ్యూనికేషన్స్, పరిశ్రమలు, వాణిజ్య శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుని జనసేన జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను కలిశారు. ఈ సందర్భంగా వివిధ సమస్యలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో జగ్గయ్యపేట మాజీ మున్సిపల్ కౌన్సిలర్, ఆర్యవైశ్య మహా సభ వర్కింగ్ ప్రెసిడెంట్ వర్తక సంఘం అధ్యక్షులు చారుగుంట్ల వెంకట లక్ష్మీనారాయణ (కొండ) పాల్గొన్నారు.

లబ్ధిదారులకు ఇబ్బంది కలిగించొద్దు

గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో గీతాంజలి శర్మ

అధికారులతో మాట్లాడుతున్న గీతాంజలి శర్మ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో ఉచిత గ్యాస్ సిలిండర్ పథకం పొందే విషయంలో లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలిగించకుండా అన్ని విధాల సహకరించాలని జిల్లా సంయుక్త కలెక్టర్ గీతాంజలి శర్మ గ్యాస్ పంపిణీ దారులను ఆదేశించారు. మంగళవారం నగరంలోని కలెక్టరేట్లో సంయుక్త కలెక్టర్ వారి చాంబర్లో వివిధ గ్యాస్ ఏజెన్సీల ప్రతినిధులతో ఉచిత గ్యాస్ సిలిండర్ల పంపిణీపై సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంయుక్త కలెక్టర్ మాట్లాడుతూ పథకం కింద ప్రయోజనం పొందే లబ్ధిదారులు వారి గ్యాస్ ఏజెన్సీలో గ్యాస్ కోసం బుకింగ్ చేసుకుని గ్యాస్ ధరను గ్యాస్ ఏజెన్సీ వారికి పూర్తిగా మొదట చెల్లించాల్సి ఉంటుందన్నారు. ఈ తరువాత అర్హులైన లబ్ధిదారుల బ్యాంకు ఖాతాలకు రెండో రోజుల్లో నగదు జమ అవుతుందన్నారు. గ్యాస్ ఏజెన్సీల వద్దకు లబ్ధిదారులు పెద్ద ఎత్తున వచ్చే అవకాశం ఉందని అక్కడ వారికి ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలన్నారు. గ్యాస్ బుకింగ్ కోసం ఆందోళన చెందవలసిన అవసరం లేదని, సంయమనం పాటించాలని, ఐదునెలల సమయం ఉంటుందని వివరించాలన్నారు. ప్రతి రోజు ఎంతమంది గ్యాస్ సిలిండర్ కోసం బుకింగ్ చేసుకున్నారో వారి వివరాలను రోజువారి నివేదికలో పొందుపరిచి పంపాలన్నారు. ఈ పథకంపై ఏమైనా అభ్యంతరాలు, సూచనలు, సమస్యలు ఉంటే టోల్ ఫ్రీ నెంబరు 1967కు ఫోన్ చేసి తెలపవచ్చన్నారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల అధికారి పార్వతి తదితరులు పాల్గొన్నారు.

కొండలమ్మ సన్నిధిలో కలెక్టర్, ఎస్పి

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: మండలంలోని వేమవరం శ్రీ కొండలమ్మ అమ్మవారిని కృష్ణాజిల్లా కలెక్టర్ డీకే బాలాజీ, జిల్లా ఎస్పీ ఆర్.గంగాధర్‌రావు మంగళవారం దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రధాన అర్చక శివ సంతోష్ శర్మ అర్చక స్వాములచే పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇద్దరిని శేషా వస్త్రములతో సత్కరించి అమ్మవారి చిత్రపటం, ప్రసాదాలను దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు అందజేశారు.

మండల అధ్యక్షునిగా రవి

ప్రజాశక్తి-అవనిగడ్డ: నియోజకవర్గంలో జై భీమ్ భారత్ పార్టీని పటిష్టం చేసేందుకు పార్టీ అధినేత జడ శ్రవణకుమార్ ఆదేశాల మేరకు జై భీమ్ భారత్ పార్టీ అవనిగడ్డ మండల అధ్యక్షుడిగా బంధలాయి చెరువు గ్రామానికి చెందిన గోరుముచ్చు రవిని నియమించడం జరిగిందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ సముద్రాల అంబేద్కర్ తెలిపారు. ఈ మేరకు రవికి మంగళవారం పార్టీ కార్యాలయం వద్ద నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ గ్రామస్థాయిలో జై భీమ్ భారత పార్టీని బలోపేతం చేయడంతో పాటు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారానికి కృషి చేయనున్నట్లు తెలిపారు.

గుడివాడ పట్టణ సమస్యలపై సమీక్ష

ప్రజాశక్తి-గుడివాడ

పట్టణంలోని ప్రజల సమస్యల పరిష్కారానికి మున్సిపల్ అధికారులు చిత్త శుద్ధితో పనిచేయాలని మున్సిపల్ కమీషనర్ బి.శ్రీనివాసరావు, అన్నారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలోని కమిషనర్ చాంబర్‌లో మున్సిపల్ ఆర్‌డి నాగనరసింహారావుతో టెలీ కాన్ఫరెన్స్‌లో పట్టణంలోని పలు సమస్యలపై చర్చించారు. అనంతరం ఆయన విలేకర్లుతో మాట్లాడుతూ పట్టణాన్ని సుందరవదనంగా తీర్చిదిద్దేందుకు తీసుకోవలసిన చర్యలపై మున్సిపల్ అధికారులతో సమీక్ష సమావేశాన్ని నిర్వహించడం జరిగిందన్నారు. ప్రత్యేకంగా త్రాగునీరు, శానిటేషన్‌లపై చర్చించడం జరిగిందన్నారు. అధికారులు పట్టణ ప్రజలకు అందుబాటులో ఉంటూ ఏ సమస్య వచ్చినా వాటి పరిష్కారానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో మున్సిపల్ ఇంజనీరింగ్ డిఇలు, ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

క్లాప్ ఆటోడ్రైవర్ల సమ్మె విరమణ

పెనమలూరు: తాడిగడప మున్సిపాలిటీలో క్లాప్ ఆటో డ్రైవర్లు సమ్మె విరమించారు. పెండింగ్లో ఉన్న జీతాల కోసం ఈ నెల 14వ తేదీ నుంచి ఆటో డ్రైవర్లు సమ్మె చేపట్టారు. 28వ తేదీన స్వయంభు అధికారి రాజ్‌కుమార్, తాడిగడప మున్సిపాలిటీ కమిషనర్ భవాని ప్రసాద్, అసిస్టెంట్ కమిషనర్ కిరణ్, సిఐటియు నాయకులు యు.త్రిమూర్తులు. మస్తాన్వలి, వై.సరళ కార్మికులతో చర్చలు జరిపారు. కార్మికులకు రావాల్సిన జీతాలు జమ చేయడంతో వారు సమ్మె విరమించారు. మంగళవారం నుంచి కార్మికులు తిరిగి విధుల్లో చేరారు. ఈ

సందర్భంగా పెనమలూరు మండల సిఐటియు కార్యదర్శి ఉప్పాడ త్రిమూర్తులు మాట్లాడుతూ ఇంకా కార్మికులు సమస్యలు కొన్ని పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని కూడా త్వరగా పరిష్కరించాలని కోరారు.

ప్రొటోకాల్‌పై అధిష్టానికి ఫిర్యాదు చేస్తా

వెంకటరాఘవపురం సర్పంచ్ కాకరాల

ప్రజాశక్తి-గుడివాడ: టిడిపి స్వరంచ్‌గా ఉన్నప్పటికి కనీసం తన గ్రామంలో పనులు ప్రారంభానికి తనను ఆహ్వానించకుండా పార్టీ నాయకులు వ్యవహరించడం, ప్రొటోకాల్ కూడా పాటించకుండా గ్రామంలో పనులు ప్రారభించడం బాధాకరమని గుడివాడ డివిజన్ సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు, వెంకటరాఘవపురం సర్పంచ్ కాకరాల సుబాష్‌చంద్రబోసు (సురేష్) ఆవేదన వ్యక్తం చేశారు. దీనిపై అధిష్టానానికి ఫిర్యాదు చేస్తానని తెలిపారు. మంగళవారం ఆయన స్వగృహంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ నందివాడ మండలంలోని వెంకటరాఘవపురంలో సోమవారం పనికి ఆహర పథకంలో సుమారు 7 లక్షల రూపాయిలతో రోడ్ల పనులకు మాజీ

ఎమ్మెల్యే రావి వెంకటేశ్వరరావు ప్రారంభించడం సర్పంచ్ తనకు అవమానంగా ఉందన్నారు. ఎమ్మెల్యే వెనిగండ్ల రాము నేతృత్వంలో పనిచేస్తున్న కొంత మంది ఈ విధంగా వ్యవహరించడం పార్టీకి నష్టం వాటిల్లుతుందన్నారు. పంచాయితీ రాజ్ ఏఇ సూరిబాబును ఇక్కడ పనులు ప్రారంభించే ముందు ఎందుకు సమాచారం ఇవ్వలేదని ప్రశ్నించడం జరిగిందన్నారు. తన గ్రామంలో తులసీబాబు, మాజీ ఎమ్మెల్యే రావి పెత్తనం ఏమిటని ప్రశ్నించారు. తన పట్ల టిడిపి గుడివాడ నేతలు వివక్ష చూపించడం తగదన్నారు. ఈ విషయాలను ముఖ్యమంత్రి చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు.

ఉపాధి కల్పనకు నైపుణ్య గణన

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాల్లాలో ఉపాధి అవకాశాల కల్పనకు నైపుణ్య గణన ఎంతో ఉపయోగపడుతుందని, ఈ సర్వేకు పూర్తి స్థాయిలో సిద్ధం కావాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ గ్రామ వార్డు సచివాలయ సిబ్బందిని ఆదేశించారు. కలెక్టరేట్‌లోని మీకోసం సమావేశపు మందిరంలో మంగళవారం జిల్లా నైపుణ్యాభివద్ధి సంస్థ అధికారులు, గ్రామ వార్డు సచివాలయ సిబ్బందికి నిర్వహించిన కార్యశాలలో జిల్లా కలెక్టర్ పాల్గొని పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సర్వేలో ప్రధానంగా విద్యార్హతలు, నైపుణ్యాలు, ప్రస్తుత ఉపాధి వివరాలు, సామాజిక ఆర్థిక స్థితిగతులు, ఆకాంక్షలు తదితర ప్రశ్నల ద్వారా ప్రత్యేకంగా రూపొందించబడిన నైపుణ్యం మొబైల్ యాప్ ద్వారా ఈ సమాచారం సేకరించాల్సి ఉంటుందన్నారు. ఇంటింటికి వెళ్లి 15 నుంచి 59 సంవత్సరాల మధ్య వయసున్న ప్రతి ఒక్కరికి సర్వే చేపట్టి డేటా సేకరించాలని, దీనిపై ఎవరికి ఎటువంటి సందేహాలున్నా నివత్తి చేసి నైపుణ్య గణన ఉపయోగాలను వారికి ఓపిగ్గా వివరించాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ వార్డు సచివాలయాల జిల్లా కోఆర్డినేటర్ రవికాంత్ పాల్గొన్నారు.

వృద్ధులు, వికలాంగుల సమస్యలు పరిష్కరించాలి

పోలీస్ స్టేషన్‌కు వచ్చే వృద్ధులు, వికలాంగుల పట్ల మర్యాదగా ప్రవర్తించడంతో పాటు వారికి అండగా నిలిచి వారి సమస్యలను సానుకూలంగా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పోలీస్ అధికారులకు సూచించారు. మంగళవారం నగరంలోని జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన నేర సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ జిల్లా పోలీస్ అధికారి ఆర్.గంగాధర్‌రావుతో కలిసి పాల్గొన్నారు.తొలుత జిల్లా ఎస్పీ మొక్కను అందజేసి జిల్లా కలెక్టర్‌కు స్వాగతం పలికారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం సీనియర్ సిటిజన్స్ మెయింటెనెన్స్ చట్టం చేసిందని ఆ చట్ట ప్రకారం ఎవరైతే పిల్లలు వద్దులైన తమ తల్లిదండ్రులను సరిగా చూసుకోని పక్షంలో వారికి నెలకు పది వేల రూపాయల చొప్పున అందించాల్సి ఉందన్నారు. దీన్ని దష్టిలో పెట్టుకొని మీ పరిధిలో వద్ధ తల్లిదండ్రులు ఎవరైనా సరే పోలీస్ స్టేషన్లకు వస్తే వారి పట్ల సానుకూల దక్పథంతో వ్యవహరించి, వారి సమస్యలను సంబంధిత రెవెన్యూ డివిజన్ అధికారికి రిఫర్ చేయాలని సూచించారు. అంతేకాకుండా జిల్లా స్థాయి కమిటీకి చైర్మన్గా తాను మండల స్థాయిలో కూడా కమిటీలను ఏర్పాటు చేశామని అందులో స్టేషన్ హౌస్ ఆఫీసర్ సభ్యులుగా ఉంటారని వివరించారు. సాధారణంగా సమాజంలో వికలాంగులను చిన్నచూపు చూస్తారనే అనే భావన వారిలో ఉంటుందన్నారు. ఈ నేపథ్యంలో పోలీస్ స్టేషన్లకు వచ్చే వారి పట్ల మర్యాదగా ప్రవర్తించి వారి సమస్యలను ప్రాధాన్యతతో పరిష్కరించాలన్నారు. ఇటీవల తన అధ్యక్షతన జరిగిన సమీక్షా సమావేశంలో వికలాంగులు ఈ విషయం వెల్లడించారని ఇది వారి నిజమైన అభ్యర్థన అన్నారు. వికలాంగుల ఆస్తులను ఎవరైనా కబ్జా చేసిన లేదా వారిపై దాడి చేసిన వారికి అండగా నిలబడి ఆదుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. సమావేశంలో అదనపు ఎస్పీ బి సత్యనారాయణ పాల్గొన్నారు.

సమావేశంలో పాల్గొన్న పోలీస్ సిబ్బంది

యుటిఎఫ్ గన్నవరం కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-గన్నవరం: యుటిఎఫ్ గన్నవరం మండలం నూతన కార్యవర్గాన్ని మంగళవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల ఆవరణలో యుటిఎఫ్ గన్నవరం మండల మహాసభ జరిగింది. సంఘం గౌరవ అధ్యక్షులుగా దాసరి నవభారతి, అధ్యక్షులుగా జి.రవిబాబు, సహాధ్యక్షులుగా తాతా శ్రీనివాస్, సహాధ్యక్షురాలుగా డి.నాగసూర్యకుమారి, ప్రధాన కార్యదర్శిగా జి.రాజబాబు, కోశాధికారిగా డి.శివప్రసాద్, కార్యదర్శులుగా సి.హెచ్.రత్నకుమారి, జె.కుమారి, ఎన్.సృజశ్రీ, బి.జ్ఞానానందం, కె.ఉమాశంకర్, యం.వి.చలపతిరావ్, డి కుమార్, పి.బాలశౌరయ్య, కె.రంగారావు, ఆడిటర్‌గా కె.నాగరాజు ఎన్నికయ్యారు. నూతన జిల్లా కౌన్సిలర్స్‌గా డి.కృష్ణవేణి, డి.బాలసుబ్బమ్మ, జి.గోవిందరాజులు, జి.జేమ్స్, ఏ.వి.రంగారావు ఎంపికయ్యారు. ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కరించాలని, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని, ఎన్నికల్లో ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలను అమలు చేయాలని, నిరుద్యోగ యువకులకు ఉద్యోగాలు కల్పించాలని మహాసభలో తీర్మానించారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు, జిల్లా కోశాధికారి మరీదు వరప్రసాద్ పాల్గొన్నారు.

రాజబాబు

రవిబాబు

స్థలాలు కేటాయించాలని ఎంఎల్‌ఎకు వినతి

ప్రజాశక్తి-అవనిగడ్డ: వరదలు వచ్చిన ప్రతిసారి తీవ్రంగా నష్టపోతున్నందున తమకు అవనిగడ్డ పరిసర ప్రాంతాల్లో నివేశనా స్థలాలు కేటాయించాలని మండల పరిధిలోని పాత ఎడ్ల లంక గ్రామస్తులు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్కు వినతి పత్రం అందజేశారు. మంగళవారం ఎమ్మెల్యే కార్యాలయం వద్ద ఆయన్ను కలిసి తమ గ్రామం వరదల వల్ల కోతకు గురై కృష్ణానదిలో కలిసిపోతుందని, ఆస్తి నష్టంతో పాటు ఒక్కోసారి ప్రాణ నష్టం కూడా జరిగి తమ వారిని కోల్పోతున్నామని తెలిపారు. వరదలు వచ్చినప్పుడు ప్రాణాలు గుప్పెట్లో పెట్టుకొని అవనిగడ్డ రావాల్సి వస్తుందని తెలిపారు. అందువల్ల తమ గ్రామస్తులందరికీ అవనిగడ్డ పరిసర ప్రాంతాల్లో స్థలాలను కేటాయించాలని వినతిపత్రం అందజేశారు బుద్ధ ప్రసాద్ మాట్లాడుతూ ఎడ్ల లంక గ్రామస్తుల సమస్య త్వరగా పరిష్కారం అయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో అవనిగడ్డ మండల జనసేన పార్టీ అధ్యక్షులు గుడివాక శేషుబాబు, ఎడ్లలంక గ్రామ సర్పంచ్ పాలెపు సామ్రాజ్యం, మోదుమూడి దామోదర్, కొల్లూరి వాసు, పాలెపు వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.



పనులు వేగవంతం చేయాలి : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: డ్రైనేజీ శాఖలో చేపట్టిన పనులు వేగవంతం చేయాలని అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ అధికారులకు సూచించారు. అవనిగడ్డలోని తన కార్యాలయంలో డ్రైనేజీ శాఖ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చల్లపల్లి సబ్ డివిజన్ పరిధితో పాటు అయినంపూడి డ్రైనేజీ పరిధిలో చేపట్టిన పనులు నూతన ప్రతిపాదనలపై దృష్టి సారించాలని కోరారు. ఈ కార్యక్రమంలో డ్రైనేజీ శాఖ డిఈఈ కిరణ్‌బాబు, కోడూరు ఏఈ అబ్దుల్ కరీం, చల్లపల్లి ఏఈలు చిరంజీవి భగవతి పాల్గొన్నారు.

నాగిరెడ్డికి పరామర్శ

ప్రజాశక్తి-గుడివాడ: ఇటీవల అనారోగ్యంతో వైద్య చికిత్స చేయించుకుంటున్న ఏపి వ్యవసాయ మిషన్ మాజీ వైస్ చైర్మన్ ఎం.విఎస్ నాగిరెడ్డిని వైసీపీ అగ్ర నేతలు పరామర్శించారు. మంగళవారం స్థానిక రాజేంద్రనగర్‌లోని నాగిరెడ్డి స్వగృహంలో వైసిపి రాష్ట్ర నేతలు సజ్జల రామకృష్ణరెడ్డి పరామర్శించి ఆరోగ్య సమాచారం అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట మాజీ మంత్రులు మేరుగ నాగార్జున, అంబటి రాంబాబు, మాజీ ఎమ్మెల్యేలు కైలే అనిల్ కుమార్, సింహాద్రి రమేష్, ఎన్టీఆర్ జిల్లా వైసీపీ కన్వీనర్ దేవినేని అవినాష్ తదితరులు పాల్గొన్నారు.

సులభంగా వృద్ధి హోమ్ రుణాలు

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : గృహ రుణాలు కోరేవారు అందరికీ సులభతరంగా అందించేందుకు గానూ తమ సంస్థ ప్రణాళికలు రూపొందించినట్లు వృద్ధి హోమ్ ఫైనాన్స్ ఎండి సుంకు రామ్ నరేష్ తెలిపారు. ఈ సందర్భంగా నగరంలోని ఓ హెూటల్ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో వివరాలను తెలిపారు. టెక్నాలజీ ఆధారిత గృహ ఆర్థిక సంస్థ వృద్ధి హోమ్ ఫైనాన్స్ రూ.310 కోట్లు సిరీస్ బి ఫండింగ్‌ను సేకరించిందన్నారు. ఈ కార్యక్రమానికి నార్వెస్ట్ వెంచర్ పార్ట్నర్స్ నాయకత్వం వహించగా ఎలివేషన్ క్యాపిటల్ కంపెనీ స్థాపకులు కూడా ఇందులో భాగస్వామ్యులయ్యారన్నారు. గృహ ఆర్థిక సేవలను అందరికీ అందుబాటులోకి తేవడం వృద్ధి లక్ష్యం అన్నారు. అధిక కస్టమర్ సెంట్రిసిటీ, సరైన రిస్క్ మేనేజ్‌మెంట్ పద్ధతులు బలమైన పంపిణీ నెట్‌వర్క్‌తో వృద్ధి హోం ఫైనాన్స్ కర్ణాటక, ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్, తెలంగాణలలో 51 శాఖలతో రూ.200 కోట్ల కంటే ఎక్కువ ఏయూఎం కలిగి ఉందన్నారు. నార్వెస్ట్ వెంచర్ పార్ట్నర్స్ ప్రిన్సిపల్ నిఖిల్ కూడా మాట్లాడుతూ ఈ తాజా పెట్టుబడితో వృద్ధి హోం ఉన్న ప్రదేశాల్లో మరింతగా విస్తరించడమే కాకుండా, తన టెక్నాలజీ మౌలిక సదుపాయాలను కూడా బలపరుస్తుందన్నారు. దీనితో కస్టమర్ అనుభవం సులభంగా ఉంటుందని, ఈ ప్రక్రియ లోన్ అప్లికేషన్ నుండి డిస్బర్స్‌మెంట్ సర్వీసింగ్ వరకు కస్టమర్ ప్రయాణాన్ని ఎల్లప్పుడూ సౌకర్యవంతంగా చేస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో వృద్ధి టీం రామ్, సందీప్, సునీల్ తదితరులు పాల్గొన్నారు.

కొత్త బ్యాంకింగ్ అవుట్‌లెట్ ప్రారంభం

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : ఉత్కర్ష్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ (ఉత్కర్ష్ ఎస్ఎఫ్బిఎల్), ఈ రోజు ఆంధ్రప్రదేశ్‌లో తమ కొత్త బ్యాంకింగ్ అవుట్‌లెట్‌ను ప్రారంభిస్తున్నట్లు బ్యాంక్ సిఇఒ గోవింద సింగ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ ప్రారంభంతో స్థానిక కమ్యూనిటీలకు బ్యాంకింగ్ సేవలను మరింతగా అందుబాటులోకి తెచ్చేలా బ్యాంక్ రాష్ట్రంలో తమ కార్యకలాపాలను విస్తరించటం కొనసాగిస్తోందన్నారు. 'తిరుపతిలో తమ బ్యాంకింగ్ నెట్‌వర్క్‌ను విస్తరించడం పట్ల తాము సంతోషిస్తున్నామని అన్నారు. రాష్ట్రంలో మా కార్యకలాపాలను విస్తరించే దిశగా ఇది ఒక ముఖ్యమైన ముందడుగు, ఈ బ్యాంకింగ్ అవుట్‌లెట్ ప్రారంభోత్సవం, స్థానిక కమ్యూనిటీలకు బ్యాంకింగ్ సేవలను పొందడంలో మాత్రమే కాకుండా, స్థానిక కమ్యూనిటీల్లో ఆర్థిక అభివృద్ధి, ఆర్థిక చేరిక, సాధికారతను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. పొదుపు, కరెంట్ ఖాతాలు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు, రికరింగ్ డిపాజిట్‌లు సహా విభిన్నమైన ఆర్థిక ఉత్పత్తులు, సేవల శ్రేణిని తమ కస్టమర్లకు అందించే స్థితిలో బ్యాంక్ ఉందన్నారు.

కాలుష్య నియంత్రణపై ప్రజా పోరాట గళం ఫోరం ఏర్పాటు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలో మరల ఎన్‌టిటిపిఎస్ బూడిద తుపాను తారాస్థాయికి చేరింది. బూడిద నివారణకు తగిన చర్యలు తీసుకుంటామని ఎన్‌టిటిపిఎస్ అధికారులు స్పందించక పోవడంతో స్థానికుల్లో చలనం వచ్చింది. బూడిద కాలుష్య నివారణ చర్యలో విటిపియస్ అధికారుల నిర్లక్ష్యం వల్ల ప్రజారోగ్యం కలుషితం కావడంపై పోరాటం ఉధృతి పెంచేందుకు డాక్టర్ ఎన్‌టిటిపిఎస్ కాలుష్య నియంత్రణ ప్రజాపోరాట గళం ఫోరంను ఏర్పాటు చేశారు. ఫోరం కన్వీనర్‌గా పసుమర్తి వెంకట సుబ్రహ్మణ్యం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. బుధవారం ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ నుంచి విటిపియస్ పాత గేటు వరకు ర్యాలీ నిర్వహించి అనంతరం బూడిద కాలుష్యం పై డాక్టర్ ఎన్ టి టి పి ఎస్ కాలుష్య నియంత్రణ ప్రజా పోరాట గళం ఫోరం తరుపున బూడిద సమస్యలపై వినతిపత్రం అందజేస్తామని ఫోరం సభ్యులు తెలిపారు. సమావేశంలో తుమ్మలపాలెం ఎంపీటీసీ, జనసేన మండల అధ్యక్షులు పోలిశెట్టి తేజ, ఇబ్రహీంపట్నం సిపియం మండల కార్యదర్శి యం మహేష్, సిపిఎం నాయకులు ఎ విఠల్ రావు, ఎం సిపిఐయు రాష్ట్ర నాయకులు గొల్లపూడి ప్రసాద్, జూపూడి బూడిద బాధితురాలు సుగుణ, తదితరులు పాల్గొన్నారు.

పవర్ మిక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పుస్తకాలు పంపిణీ

ప్రజాశక్తి - నందిగామ : ప్రభుత్వ పాఠశాలలో చదువుకుంటున్న పేద విద్యార్థులకు ఉచితంగా 3500 నోటు పుస్తకాలను పవర్ మిక్ సంస్థ హైదరాబాదు వారు అందించడం పట్ల నందిగామ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య సంస్థ వారికి కృతజ్ఞతలు తెలిపారు. మంగళవారం నందిగామ పట్టణం స్థానిక కాకాని నగర్ కార్యాలయంలో పవర్ మిక్ సంస్థ వారు అందించిన పుస్తకాలను సౌమ్య చేతుల మీదుగా విద్యార్థులకు అందజేశారు. ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుకునే పిల్లలు వారు అందించే ఈ సహకారంతోపాటు పిల్లలు కూడా బాగా చదువుకొని ఉన్నత స్థితికి చేరుకోవాలని కోరారు. భవిష్యత్తులో కూడా మరింతమంది పేద పిల్లలను పవర్ మిక్ సంస్థ ఫౌండేషన్ ఆదుకోవాలని ఆయన కోరారు. సంస్థ ప్రతినిధులు వాసిరెడ్డి శ్రీనివాస్, శిరీష, గిరి పాల్గొన్నారు.

నష్టాల బాటలో పత్తి రైతులు

నాణ్యత పేరుతో నిలువు దోపిడీ - క్వింటా రూ.5 వేలు

తెగులు సోకిన పత్తి

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ నియోజకవర్గంలో వాణిజ్య పంటలే అధికంగా సాగువుతాయి. వాటిలో సింహ భాగం పత్తి పంట. నియోజకవర్గంలో 1,700 హెక్టార్ల పత్తి పంట సాగవుతుంది. మొదట్లో సకాలంలో వర్షాలు పడటంతో అంతా బాగానే ఉందని రైతులు ఆనందపడ్డారు. అయితే గత నెలలో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురవడంతో చాలాచోట్ల పత్తి పొలాల్లో నీరు నిలవడం వల్ల పంటలు దెబ్బతిన్నాయి. దీనికి తోడు చాలా చోట్ల కలుపు దట్టంగా పెరిగిపోవడంతో దాన్ని తొలగించేందుకు రైతులు తీవ్రంగా శ్రమించాల్సి వచ్చింది. రెండు మూడుసార్లు పొలంలో కలుపు తీయాల్సి రావడంతో కూలి ధర అమాంతం పెరిగిపోయింది. ఇప్పటికే పెట్టుబడి కోసం బ్యాంకుల్లో లోను, ప్రైవేటు ఫైనాన్స్ లోను, నగలు సైతం తాకట్టు పెట్టడంతో, బయట వడ్డీలకు అప్పు తెచ్చి పెట్టుబడి పెట్టారు. భారీ వర్షాల కారణంగా దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం రూ.10వేలు చొప్పున నష్టపరిహారం ప్రకటించింది. అయితే అధికారులు అంచనాలు సక్రమంగా రూపొందించక పోవడంతో అందరికీ పరిహారం అందలేదన్నది వాస్తవం. ప్రస్తుతం పత్తి మొదటి తీత దశలో ఉంది. ఇప్పటికీ ఎకరానికి సుమారుగా 70 వేల నుంచి 80 వేల రూపాయల వరకు పెట్టుబడి పెట్టామని రైతులు వాపోతున్నారు. ఈ సంవత్సరం పత్తి ఎకరానికి ఐదు క్వింటాలు నుంచి ఆరు క్వింటాలు కూడా రాని పరిస్థితి. ఉందని రైతులు వాపోతున్నారు. మొదటి పత్తి బయట దళారులు క్వింటా పత్తి ధర రూ.5వేలు నుంచి 5,500 వరకు కొనుగోలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం నిర్ణయించిన పత్తి క్వింటాకు మద్దతు ధర 7,521/ ఇప్పుడైనా ప్రభుత్వం సిసిఐ కేంద్రాలు తెరిచి పత్తిని కొనుగోలు చేయాలని నియోజకవర్గ అన్నదాతలు వాపోతున్నారు. లేనిపక్షంలో భారీగా నష్టాలు వాటిల్లుతాయని పత్తి రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

తైక్వాండో ఛాంప్ కెబిఎన్

ప్రజాశక్తి - వన్‌టౌన్ : కృష్ణా విశ్వవిద్యాలయం అంతర్ కళాశాలల తైక్వాండో ఛాంపియన్‌గా తమ కళాశాల విద్యార్థి మధు నిలిచాడని కాకరపర్తి భావనారాయణ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి.కృష్ణవేణి మంగళవారం తెలిపారు. తమ కళాశాల విద్యార్థి కె.మధు బంగారు పతకం సాధించి తమ కళాశాల కీర్తిని ఇనుమడింపజేశాడని పేర్కొన్నారు. కైకలూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఇటీవల జరిగిన ఈ పోటీల్లో తమ విద్యార్థి బంగారు పతకం సాధించటమే కాకుండా జమ్మూకాశ్మీర్‌లో జరిగే ఆల్ ఇండియా అంతర్ విశ్వవిద్యాలయ టైక్వాండో పోటీలకు ఎంపికైనట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎంపికైన విద్యార్థి మధును, తీర్చిదిద్దిన కళాశాల క్రీడా విభాగాధిపతి డి.హేమచంద్రరావులను హిందూ హైస్కూల్ విద్యాసంస్థల అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ డాక్టర్ వి. నారాయణరావు అభినందించినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం. వెంకటేశ్వరరావు, పీఎల్ రమేష్, డాక్టర్ కే. రామకష్ణ తదితరులు పాల్గొన్నారు.

వాలీబాల్ విజేత చీరాల

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : మండల పరిధిలోని అన్నేరావుపేట తండాలో జరిగిన వాలీబాల్ టోర్నమెంట్ ఘనంగా ముగిసింది. ఈ టోర్నమెంట్‌లో మొదటి బహుమతి చీరాల టీం - రూ.30 వేలు (దాత : ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు)), రెండో బహుమతి విశాఖపట్నం - రూ.25 వేలు (దాత :బాణావతు నాగు), మూడో బహుమతి పశ్చిమ గోదావరి - 20 వేలు(దాత :బాణావతు రమేష్), నాలుగో బహుమతి మేడారం - రూ.15 వేలు (దాత :గోపి, వెంకయ్య) గెలుపొందారు. విజేతలకు టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కె విజయబాబు, తెలుగు యువత విజయవాడ పార్లమెంటు ఉపాధ్యక్షులు పైడిమర్ల కిరణ్ కుమార్ రెడ్డి, తెలుగు యువత మండల మాజీ అధ్యక్షుడు ఉయ్యూరు వెంకటేశ్వరరెడ్డి (పెద్దబాబు) అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ నిర్వాహకులు మారగాని స్వామి, భరోతు నాగరాజు, మాన్సన్, ప్రణయ్, సుకుమార్ రెడ్డి పాల్గొన్నారు.

రాష్ట్ర పోటీలకు చిలుకూరు విద్యార్థులు

ప్రజాశక్తి - మైలవరం : రాష్ట్రస్థాయి ఖో ఖో, యోగా పోటీలకు శ్రీ అప్పిడి సుబ్బారెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు ఎంపికైనట్లు ఆ పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు వి.నారాయణరావు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల గుడివాడలో జరిగిన ఖో.ఖో సెలక్షన్స్‌లో అండర్-14 విభాగంలో టి.సంజన, విజయవాడలో జరిగిన యోగసెలక్షన్స్‌లో అండర్ -14 విభాగంలో వి.పల్లవిలు ఎంపికైనట్లు ఆయన పేర్కొన్నారు. ఎంపికైన విద్యార్థులతో పాటు వ్యాయామ ఉపాధ్యాయులను పాఠశాల యాజమాన్య కమిటీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు అభినందించారు.

దీపావళి స్టాల్స్ ఏర్పాటులో పర్యవేక్షణ నిల్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర పాఠశాల గ్రౌండ్‌లో ఏర్పాటుచేసిన దీపావళి దుకాణాల ఏర్పాట్లలో అధికారుల పర్యవేక్షణ కొరటడింది. నిబంధనల ప్రకారం షాపుల ఏర్పాట్లలో టార్పలిన్ పట్టాలను, షామియానాలను ఉపయోగించ కూడదని నిబంధనలు ఉన్నప్పటికీ దుకాణ దారులు షామియానాలతో దుకాణాలను ఏర్పాటు చేశారు. రాష్ట్రంలో వరుసగా దీపావళి దుకాణాల్లో అగ్ని ప్రమాదాలు సంభవించి ఆస్తి నష్టం, ప్రాణ నష్టం జరుగుతున్న జగ్గయ్య పేటలో మాత్రం నిబంధనలకు విరుద్ధంగా దుకాణాలు ఏర్పాటు చేసిన అధికారుల స్పందన కరువైంది. దుకాణ దారులు మాత్రం పర్యవేక్షణ అధికారులకు ముడుపులు చెల్లించామని బహిరంగంగానే ధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధి కారులు స్పందించి నిబంధనలు అనుగు ణంగా ప్రమాదాలు నివారించే విధంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

మద్దతు ధరకే ధాన్యం కొనుగోళ్లు

ప్రజాశక్తి - తిరువూరు : ఖరీఫ్ ధాన్యం కొనుగోలుకు త్వరలో కేంద్రాలు ప్రారంభమవు తాయని, ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధరకు రైతుల నుంచి నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తారని తిరువూరు మండల వ్యవసాయాధికారి పద్మ తెలిపారు. మండలంలోని మల్లేలలో మంగళవారం పొలంపిలుస్తోంది కార్యక్రమాన్ని వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర సాధారణ రకం క్వింటాలుకు రూ.2300, గ్రేడ్-ఏ రకానికి రూ.2320 చొప్పున కొనుగోలు చేస్తారని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. మల్లేలలో కోతకు వచ్చిన వరి పంటను ఆమె పరిశీలించారు.

ప్రజాశక్తి
ప్రతి అక్షరం... ప్రజల పక్షం

పుట్టినరోజు, వివాహ వేడుక, పదవీ విరమణ, జయంతి, వర్ధంతి, శ్రద్ధాంజలి మరియు లీగల్ మొదలగు అన్నిరకాల ప్రకటనలకై...

మీ బంధు మిత్రులకు తక్కువ సమయంలో సమాచారం తెలపాలంటే తక్కువ ఖర్చుతో ప్రకటనలకై మీ సమీపంలోని ప్రజాశక్తి కార్యాలయంలో గానీ లేదా క్రింది నెంబర్‌కు గానీ సంప్రదించగలరు.
సెల్ నెం: 94900 99530, 94900 99218

విజ్ఞప్తి
స్థానిక వార్తలతో పాటు, జాతీయ, అంతర్జాతీయ వార్తలు, విశ్లేషణల సమాహారం... ప్రజాశక్తి. చందా దారులుగా చేరండి.
94900 99218, 9490099530 నెంబర్లను సంప్రదించండి.